## విలేకరులు కావలెను

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం : 9700370499

సీనియర్ జర్నలిస్ట్, ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



## టీవీ రిపోర్టర్లు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం : 9700370499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు | ఆదివారం 18-05-2025 | సంపుటి : 11 | సంచిక : 115 | పేజీలు : 8 | వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# ఏడు ప్రతినిధి బృందాలు.. టీమ్ లీడర్లు వీరే..



న్యూఢిల్లీ: ఉగ్రవాదుల బండారాన్ని బయటపెట్టేందుకు, ఉగ్రకుట్రల్ని అందరికీ విశదీకరించేందుకు భారత ప్రతినిధులను విదేశాలకు మోదీ సర్కార్ పంపుతోంది. ఇందుకోసం 7 అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ టీమ్‌లను లీడ్ చేసే నాయకుల పేర్లను కూడా ప్రకటించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల లిస్ట్ పంపాలంటూ అన్ని పార్టీలను కేంద్రం కోరింది. అనంతరం ప్రతినిధుల బృందం జాబితాను ప్రకటించింది. మే ద్వితీయార్థంలో ఈ టీమ్‌లు విదేశాలకు వెళ్లనున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన క్రమంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది.కాగా, కేంద్రం ప్రకటించిన ఏడు ప్రతినిధుల బృందాలకు ఏడుగురు పార్లమెంట్ సభ్యులు సారథ్యం వహించనున్నారు. కాంగ్రెస్ నుంచి శశిథరూర్, బీజేపీ నుంచి రవిశంకర్ ప్రసాద్, జేడీయూ నుంచి సంజయ్ కుమార్ ఝా, బీజేపీ నుంచి బైజయంత్ పాండా, డీఎంకే నుంచి కనిమొళి, ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, శివసేన నుంచి శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే పేర్లను ప్రకటించారు. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్, రష్యా ప్రతినిధి బృందానికి కనిమొళి, ఆఫ్రికా ప్రతినిధి బృందానికి శ్రీకాంత్ షిండే, గల్ఫ్ దేశాలకు రవి శంకర్ ప్రసాద్ నేతృత్వం వహిస్తారు.అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించనుండగా, టీమ్‌లో శాంభవి చౌదరి, సర్ఫరాజ్ అహ్మద్, సుదీప్ బందోపాధ్యాయ్, హరీష్ బాలయోగి, శశాంక్ మణి ప్రతిపాఠి, భువనేశ్వర్ కలిత, మిలంద్ దేవర ఉన్నారు. వీరితోపాటు అమెరికాకు మాజీ రాయబారి రణ్‌జిత్ సింగ్ సంధు, ఐఓఆర్ డెర్కటర్ వరుణ్ జెఫ్ కూడా ఉన్నారు. ఏడు ప్రతినిధి బృందాలలో నాలుగింటికి అధికార ఎన్డీయే, మూడింటికి విపక్ష ఇండియా కూటమి సారథ్యం వహించనున్నాయి. ఒక్కో డెలిగేషన్ సుమారు ఐదు దేశాల్లో పర్యటిస్తుందని, ప్రతి టీమ్‌తోనూ పలువురు ప్రముఖ దౌత్యవేత్తలు ఉంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## రాబోయే మూడు రోజుల్లో తెలంగాణకు భారీ వర్ష సూచన..!

హైదరాబాద్ మే 17 ): రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాగల మూడు రోజులలో రిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుండి ఐదు డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున నైరుతి రుతుపవనాలు మరింత పురోగమిస్తూ దక్షిణ అరేబియా సముద్రం, దక్షిణ బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలు, అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతం, మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాలలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణ, దాని పరిసర ప్రాంతాలలో ఈరోజు ఒక ఉపరితల చక్రవాత ఆవర్తనం ఏర్పడింది. నిన్న ఆగ్నేయ బంగాళాఖాతం, దాని పరిసరాల్లో ఏర్పడిన ఉపరితల చక్రవాత ఆవర్తనం ఈరోజు సగటు సముద్ర మట్టం నుండి 1.5 నుండి 5.8 కి మీ ఎత్తులో కొనసాగుతోంది. ఈ ఆవర్తనం నుండి ద్రోణి ఒకటి మధ్య కోస్తా ఆంధ్ర తీరం వరకు సగటు సముద్రమట్టం నుండి 1.5 ఒ 5.8 కి. మీ ఎత్తులో ఏర్పడింది. ఈ ద్రోణి ఎత్తు పెరిగే కొద్దీ నైరుతి దిక్కుకు వాలి ఉంది అని వాతావరణ శాఖ పేర్కొంది.ఇక రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో.. ఈ రోజు, రేపు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కొన్ని జిల్లాలలో చాలాచోట్ల కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి తేలికపాటి నుండి మోస్తరు జిల్లాలలో కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది.రోజు, రేపు రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు, గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగం కలిగిన ఈదురుగాలులు కూడిన భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాలలో ఉరుములు మెరుపులు మరియు గంటకు 30-40 కి.మీ వేగం కలిగిన ఈదురుగాలతో కూడిన వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉంది హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.



# ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్ లను అందచేసిన ముఖ్యమంత్రి

కర్నూలు(విజయ సారథి):ఇద్దరు రైతులకు కిసాన్ డ్రోన్ లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందచేశారు.శనివారం కర్నూలు నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ప్రజా వేదిక కార్యక్రమంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ - కిసాన్ డ్రోన్స్ స్టాల్, లను, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్టాల్, ఎకో సైన్, హిందుస్థాన్ రీసైక్లింగ్ హబ్, నానో బబుల్ మిషన్ పరిశీలించారు. ముఖ్యమంత్రి వ్యవసాయ యాంత్రీకరణ - కిషన్ డ్రోన్స్ స్టాల్ ను పరిశీలిస్తూ వ్యవసాయంలో డ్రోన్ కిసాన్ డ్రోన్ ను ఉపయోగిస్తున్న కోడుమూరు మండలం కొంగనపాడుకు చెందిన రాఘవేంద్ర గౌడ్ తో మాట్లాడారు.ఎన్ని ఎకరాలలో డ్రోన్ స్ప్రేయింగ్ చేశారు. రైతులకు ఎకరా మీద ఎంత లాభం వస్తుంది, సీజన్ పరంగా ఎంత లాభం వస్తుంది, అని వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు.ఈ అంశం మీద ఒక ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు.ఇంకా ఎక్కువ మంది రైతులకు డ్రోన్ లను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ ను ఆదేశించారు.స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర స్టాల్ ను పరిశీలిస్తూ నెలవారీగా కార్యక్రమాల నిర్వహణ బోర్డు ను పరిశీలించారు.రీసైక్లింగ్ కంపెనీ స్టాల్ ను పరిశీలిస్తూ రాష్ట్రంలో ఉన్న 16 వేల గ్రామాలకు సంబంధించిన ప్లాస్టిక్, ఈ వెస్ట్, బ్యాటరీ తదితర డ్రై వేస్ట్ ను కలెక్ట్ చేసి టెండర్ లకు






పిలుస్తామని అందులో పార్టిసిపేట్ అవ్వాలని ముఖ్యమంత్రి రీసైక్లింగ్ కంపెనీకి సూచించారు.నానో బబుల్ టెక్నాలజీ స్టాల్ ను పరిశీలిస్తున్న సమయంలో అక్కడ ఉన్న ప్రతినిధి ఈ మెషిన్ గురించి ముఖ్యమంత్రి కి వివరిస్తూ ఈ మెషిన్ ను సరస్సులు, చెరువులలోకి పంపించిన ఎడల శుభ్రం చేస్తుందని, తెలుపగా 3 ప్రదేశాలలో ఉన్నటువంటి చెరువులలో ఈ మెషిన్ ను పంపించి ఎలా ఉపయోగకరంగా ఉందో తెలియచేయాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారిని ఆదేశించారు.క్రిష్ణగిరి మండలం పోతుకల్లు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి సుందర రామయ్య రైతు గ్రూపు సభ్యుడు మార్కండేయులుకు, దేవనకొండ మండలం కరివేముల గ్రామానికి చెందిన బిస్మిల్లా గ్రూపు రైతు షేక్ బడే షా వలీ కి ముఖ్యమంత్రి కిసాన్ డ్రోన్ లను అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, రాష్ట్ర న్యాయశాఖ,మైనార్టీ సంక్షేమ శాఖా మంత్రివర్యులు యన్.యండి. ఫరూక్,రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు, పెట్టుబడుల శాఖా మంత్రివర్యులు బి.సి.జనార్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తదితరులు పాల్గొన్నారు.


!! శ్రీ మహాయోగి లక్ష్మాంబికాయై నమః !!









శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ

## 93 వ వెండి రథోత్సవ ఆహ్వానం



ఆంధ్రప్రదేశ్ మరియు సమీప రాష్ట్రముల భక్తాదులు, ముఖ్యముగా కర్నూలు జిల్లా ప్రాంతములో ప్రజలు నమ్మికొలచినవారికి కొంగు బంగారమై వెలుగొందుచున్న కల్పవల్లి శ్రీ మహాయోగి లక్ష్మమ్మవ్వ వారి 93వ వెండి రథోత్సవం వైభవంగా జరుగును

స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరము వైశాఖ బహుళ సప్తమి తేది : 19.05.2025 సోమవారము ఉదయం 5-00 గంటల వరకు శ్రీ లక్ష్మమ్మవ్వవారి మూల శిలా విగ్రహమునకు, అవ్వవారి సమాధికి మరియు పరమ పవిత్రమైన శిలాపాదుకలకు అభిషేకము తదుపరి పుష్ప అలంకారాది పూజలు జరుగును. ఉదయం 10-00 నుండి మధ్యాహ్నం 2-00 గంటల వరకు భక్తులకు, సాధుసత్పురుషులకు అన్నసంతర్పణ జరుగును. మధ్యాహ్నం 3-00 గంటల నుండి ఆదోని పురవీధుల గుండా రథోత్సవం జరుగును. కావున భక్తులెల్లరూ సకుటుంబ సపరివారంగా విచ్చేసి భక్తిశ్రద్ధలతో పూజలు, నైవేద్యములు సమర్పించి తదుపరి రథోత్సవంలో పాల్గొని, శ్రీ అవ్వవారి వైభవం కన్నులారా తిలకించి ధన్యులగుదురుగా...! యని కోరుచున్నాము. భజన బృందమువారు తమ తమ బృందాలతో రథోత్సవములో భజన కీర్తనలతో పాల్గొని తరించవలెయునని మనవి.

**రథోత్సవము**

**19.05.2025 సోమవారం**

గమనిక : రథోత్సవము రోజున అన్నదానం జరుగును. ధన ధాన్య వస్తు రూపేణ విరాళములు, కానుకలు ఇవ్వగోరువారు దేవాలయ హుండీలో వేయవచ్చును లేదా దేవాలయం ఆఫీసునందు చెల్లించి తగిన రసీదును పొందవచ్చును.

ఇట్లు

రాచోటి రామయ్య, మాజీ శాసనసభ్యులు

వంశపారంపర్య ధర్మకర్త,

ఆదోని, కర్నూలు జిల్లా.ఆంధ్రప్రదేశ్.

వివరములకు సంప్రదించండి...సెల్ : 9100022718

website : http://srimahayogilakshmamma.com ను సందర్శించండి

# సంపాదకీయం

ఆదివారం 18-05-2025

## బ్రహ్మోస్ తో చైనాలో వణుకు

భారత సైన్యం ఇటీవల ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. తర్వాత పాకిస్థాన్ ప్రయోగించిన తుర్కియే డ్రోన్లు, చైనా లాంఛర్లను కూడా మన ఎస్-400 తునాతునకలు చేసింది. దీంతో పాకిస్థాన్ అమెరికాను శరణు కోరింది. ఇదే సమయంలో భారత సైనిక శక్తిని చూసిన డ్రాగన్ దేశం చైనా ఉలిక్కిపడింది. దీంతో మన సైనిక రహస్యాలు తెలుసుకునేందుకు దొడ్డిగారిన ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో భారత జలాల సమీపంలో చైనాకు చెందిన గూఢచారి నౌక 'డా యాంగ్ యి హావ్' కదలికలు అనేక అనుమానాలకు తావిచ్చాయి. ఈ నౌక హైడ్రోగ్రాఫిక్ సర్వేల పేరుతో భారత నౌకాదళ కదలికలను, జలాంతర్గాముల రాకపోకలను నిశితంగా గమనిస్తోందని, చైనా-పాకిస్థాన్ రాజకీయ సహకారాన్ని సూచిస్తోందని ప్రభుత్వ వర్గాలు అభిప్రాయపడ్డాయి. ఈ నౌక కదలికలు భారత్‌కు సవాల్‌గా మారడమే కాకుండా, హిందూ మహాసముద్రంలో చైనా యొక్క వ్యూహాత్మక ఆసక్తులను కూడా బయటపెడుతున్నాయి.డా యాంగ్ యి హావ్ ఒక భౌగోళిక, భౌతిక సర్వే నౌకగా చైనా పేర్కొన్నప్పటికీ, దీనిని భారత్‌తో సహా అనేక దేశాలు గూఢచార నౌకగా పరిగణిస్తున్నాయి. ఈ నౌక అధునాతన సెన్సర్లు, హైడ్రోగ్రాఫిక్ పరికరాలతో సముద్ర గర్భంలోని భౌగోళిక నిర్మాణాలను మ్యాప్ చేయగలదు, జలాంతర్గాముల కదలికలను గుర్తించగలదు. మిసైల్ పరీక్షల సమాచారాన్ని సేకరించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఈ నౌక భారత జలాల సమీపంలో మలక్కా జలసంధి నుండి శ్రీలంక దక్షిణం వైపు కదలడం గమనార్హం. ఈ కదలికలు భారత నౌకాదళం యొక్క ప్రతిస్పందన సామర్థ్యాన్ని, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి యుద్ధ నౌకల కదలికలను పసిగట్టే ప్రయత్నంగా భావిస్తున్నారు.చైనా బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ లో భాగమైన చైనా-పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ మీదుగా నిర్మాణంలో ఉంది. ఈ ప్రాజెక్టుపై భారత్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఇది భారత సార్వభౌమత్వాన్ని ఉల్లంఘిస్తుందని భావిస్తోంది. సీపీఈసీ విజయవంతంగా అమలు కావాలంటే, పాకిస్థాన్‌లో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక బలం అవసరం, ఇది చైనాకు కీలకం. డా యాంగ్ యి హావ్ కదలికలు ఈ ప్రాజెక్టు భద్రత కోసం సమాచార సేకరణలో భాగంగా ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నౌక సేకరించిన సమాచారం పాకిస్థాన్‌లోని జివానీ, గ్వాదర్ లేదా జిబౌటీ వంటి ప్రాంతాల్లో చైనా నిర్మించాలనుకుంటున్న సైనిక లాజిస్టిక్స్ బేస్‌కు ఉపయోగపడవచ్చు.ఆపరేషన్ సిందూర్ తర్వాత, భారత నౌకాదళం అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో అత్యంత అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో సమాయత్తమైన యుద్ధ నౌకలు, జలాంతర్గాములు మోహరించబడ్డాయి. ఈ సందర్భంలో చైనా గూఢచారి నౌక కదలికలు భారత నౌకాదళ కమ్యూనికేషన్‌లను అడ్డుకోవడానికి, జలాంతర్గాముల రాకపోకలను ట్రాక్ చేయడానికి ఉపయోగపడవచ్చని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. భారత నౌకాదళం ఈ కదలికలను నిశితంగా గమనిస్తూ, ఏదైనా దాడిని తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉంది.చైనా హిందూ మహాసముద్రంలో తన సైనిక, ఆర్థిక ప్రాబల్యాన్ని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. డా యాంగ్ యి హావ్ వంటి నౌకలు సముద్ర గర్భంలోని ఖనిజ వనరులను, సముద్ర జలాల స్వభావాన్ని అధ్యయనం చేస్తూ, చైనా నౌకాదళం జలాంతర్గామి యుద్ధ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సమాచారం సేకరిస్తున్నాయి. ఇవి భారత్‌తోపాటు ఇతర దేశాల సైనిక కదలికలను గమనించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆపరేషన్ సింధూర్‌పై భారత్‌కు వ్యతిరేకంగా , పాకిస్తాన్‌కు అనుకూలంగా తప్పుడు ప్రచారం చేశాయి టర్కీ , చైనా మీడియా సంస్థలు. అందుకే భారత్ కఠిన చర్యలు తీసుకుంది. పేర్లను మార్చేందుకు గతంలోనూ చైనా ప్రయత్నాలు చేసింది. 2017 నుంచి ఇప్పటికి నాలుగు సార్లు ఇలా కొన్ని ప్రాంతాల పేర్లు మార్చుతూ వచ్చింది. అరుణాచల్ ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో భాగమే అంటూ మరోసారి స్పష్టం చేసిన కేంద్రం.. ఇలా భారత భూభాగాల పేర్లు, మ్యాప్‌లు మార్చే హక్కు చైనాకు లేదని కౌంటర్ ఇచ్చింది. అంతర్గత భద్రతపై సమావేశంలో చైనా గ్లోబల్ టైమ్స్‌పై కూడా నిషేధం విధించినట్టు అమిత్‌షా ప్రకటించారు.అధునాతన టెక్నాలజీని ఉపయోగించడం తోనే ఆపరేషన్ సింధూర్ విజయవంతమయ్యిందన్నారు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్. 10 శాటిలైట్ల సాయంతో ఆపరేషన్ సింధూర్ పూర్తి చేశారు. భారత్ సత్తా తెలిసిందన్నారు అశ్విని వైష్ణవ్. యూపీ లోని జేవర్‌లో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.

# ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పార్క్ ను సుందరీకరించండి

స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర పార్క్ కు భూమి పూజ చేసి పైలాన్ ఆవిష్కరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు











కర్నూలు(విజయ సారథి):ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండే విధంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పార్క్ ను సుందరీకరించాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు . శనివారం కర్నూలు నగరంలోని ధనలక్ష్మి నగర్ జై రాజ్ ఇస్పాత్ లిమిటెడ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులలో భాగంగా 67 సెంట్ల విస్తీర్ణంలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న "స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పార్క్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, అధికారులతో కలిసి పైలాన్ ను ఆవిష్కరించారు. పార్క్ విస్తీర్ణం, సుందరీకరణ గురించి జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాయంకాలం ప్రజలు వచ్చి ప్రశాంతంగా కూర్చునే విధంగా ఈ పార్కును అభివృద్ధి చేయాలని, అందుకనుగుణంగా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ సూచనలు తీసుకోవాలని ముఖ్యమంత్రి జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.రెండు నెలల్లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం అభివృద్ధి పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పార్కులో సోలార్ లైటింగ్, ఫిట్నెస్ జోన్, మల్టీపర్పస్ లాన్, సీనియర్ సిటిజెన్ ఏరియా, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, సిట్టింగ్ బెంచెస్, వాకింగ్ ట్రాక్, స్టోన్ గ్రావెల్ బెడ్ ఏర్పాటు చేసి బెస్ట్ పార్కుగా తీర్చిదిద్దాలన్నారు. పార్క్ నిర్వహణ కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలన్నారు. ప్లాంటేషన్ కార్యక్రమం ఈ పార్కు లో చాలా బాగా చేయించాలని అధికారులను ఆదేశించారు.రాత్రి సమయంలో ఎటువంటి కార్యకలాపాలు జరగకుండా గేట్ లను మూసి వేయాలన్నారు అనంతరం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యానవనం సుందరీకరణ వివరాలను ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాసులు ఫ్లెక్సీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు వివరించారు.. అనంతరం ముఖ్యమంత్రి పార్కు లో చెట్టును నాటారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి భరత్, న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు యన్. యం.డి ఫరూక్, ఆంధ్రప్రదేశ్ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరునారాయణ, కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, నంద్యాల పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బైరెడ్డి శబరి, జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాషా, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్ జిల్లాజాయింట్ కలెక్టర్ బి. నవ్య, ఎమ్మెల్సీ బి.తిరుమల నాయుడు, ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ మరియు బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యం. కె. వి శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్క రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.యి శ్యామ్ కుమార్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.పార్థ సారథి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖ్యమంత్రి గారు ఇక్కడికి రావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశంతో ప్రతినెల మూడవ శనివారం ఒక థీమ్ తో సీఎం మా అందరికీ దిశా నిర్దేశం చేస్తున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో అమలు చేస్తూ ముందుకు తీసుకొని వెళుతున్నామన్నారు. జిల్లాలో 4 లక్షల మంది కి పైగా ఉద్యోగులు, ప్రజలు అందరూ కార్యక్రమాలలో పాల్గొన్నారని, వారికి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఆర్థిక అసమానతలను రూపుమాపుతూ ముఖ్యమంత్రి తీసుకుని వచ్చిన పి 4 కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. గ్రామాలలో ఇప్పటికే ఆర్థికంగా వెనకబడిన 20% మంది ప్రజలను గుర్తించడం జరిగిందన్నారు. 55 మంది మార్గదర్శకులను కూడా ఆన్లైన్లో రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి ఒక విజన్ తో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని, తదనుగుణంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ పది నెలల్లో జిల్లా అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి పెట్టామని కలెక్టర్ తెలిపారు ఇప్పటికే ఓర్వకల్ హబ్ ప్రారంభమైందని, ఇందులో 5000 ఎకరాల్లో సెంట్రల్ గవర్నమెంట్ నోడ్ వస్తుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మూడు పరిశ్రమలు ప్రారంభ దశలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.. వీటి ద్వారా 6000 ఉద్యోగాలు ఇచ్చేందుకు లక్ష్యంగా నిర్ణయించుకున్నామని, అలాగే 15% గ్రోత్ రేట్ సాధించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాను అభివృద్ధి రంగంలో నడిపించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం






బాపట్ల మే 17(విజయ సారథి)పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర సమాచార శాఖ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేశారు. శనివారం వేమూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ -ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర సమాచార శాఖ,గృహ నిర్మాణాల శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఈనెల ఎండ తీవ్రతను తగ్గించుటకు తీసుకోవాల్సిన చర్యలు అనే అంశంపై నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత వేమూరులోని నందమూరి బసవ తారక రామా బస్ షెల్టర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. బస్సు షెల్టర్ నుండి ఆపరేషన్ సింధూర్ తిరంగా యాత్ర ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ బస్సు షెల్టర్ నుండి రైల్వే గేట్ సెంటర్ వరకు జరిగింది. రైల్వే గేట్ సెంటర్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు వేమూరు శాసనసభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ సెంటర్లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఆపరేషన్ సింధూరి కార్యక్రమంలో సాయుధ దళాలు, జవాన్లు చూపిన ధైర్య సాహసాలకు మన దేశ ప్రతిష్టను ఇనుమడించే విధంగా వారు పోరాడిన తీరుకు భారత దేశ ప్రజలందరూ బాసటగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. మేమున్నాం మీ వెనుక అనే ధైర్యాన్ని కలిగించాల్సి ఉందన్నారు. జమ్మూ కాశ్మీర్ బూతల స్వర్గం అని అంటారన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీనగర్ అందాలని చూడాలని కోరుకునే వారన్నారు. దురదృష్టం ఆ అందమైన రాష్ట్రాన్ని కొంతమంది ఉగ్రవాదులు కేవలం భారతదేశాన్ని అస్థిరపరచాలని అలజడి సృష్టించాలని అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తుందని మనందరికీ తెలుసునన్నారు. కాశ్మీర్ అందాలని తిలకించడానికి వచ్చిన పర్యాటకులను పెహల్గాంలో ఉగ్రవాదులు 26 మందిని అతి దారుణంగా, కిరాతకంగా, అమానుషంగా కాల్చి చంపిన విషయం అందరికీ తెలిసిందేనని ఆయన అన్నారు. ఇటువంటి చర్యలను తిప్పి కొట్టడానికి నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ఆపరేషన్ సింధూర్ ద్వారా త్రివిధ దళాలు పాకిస్తాన్లోని 9 ఉగ్రవాద శిబిరాలను కేవలం 25 నిమిషాల్లో నేలమట్టం చేశాయని ఆయన తెలిపారు. ఈ ఆపరేషన్ కు సంబంధించి పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ప్రపంచ దేశాలకు తెలియజేసి వారి మద్దతును భారత ప్రభుత్వం కూడగట్టిందని ఆయన అన్నారు. కాల్పుల విరమణ నియమాలను ఉల్లంఘించి పాకిస్తాన్ చేసిన దాడుల్లో 23 సంవత్సరాల మన రాష్ట్ర యువకుడు మురళి నాయక్ వీరమరణం పొందారని ఆయన తెలిపారు. అదేవిధంగా అనేకమంది ఈ దాడుల్లో వీరమరణం పొందారని వారికి నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ బాసటగా నిలవాలన్నారు.ఉగ్రవాదాన్ని అంతమొందించుటలో భారత ప్రభుత్వానికి మనందరం అండగా ఉండాలని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని చాలా బాధ్యతగా నిర్వహిస్తున్నారని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన అనేక రోగాలకు గురై వైద్యం కొరకు ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. తద్వారా ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశార ఈనాడు ఆధునిక సాంకేతికత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుగంలో టెక్నాలజీ ఎవరి సొంతమో విజయం వారి సొంతమని తెలియపరిచారు. ఆధునిక సాంకేతిక యంత్రాల సహాయంతో శత్రువుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీయడం జరిగిందన్నారు. శత్రు దేశాల ఉగ్రవాదులను మట్టు పెట్టడంలో మన దేశ రక్షణ రంగం వారి అమ్ముల పొదలో ఉన్నటువంటి విలువైన సాంకేతిక పరికరాలతో ఉగ్రవాద చర్యలను తిప్పికొట్టడం జరిగినదని ఆయన అన్నారు. పాకిస్తాన్ లోని 11 ఎయిర్ బేస్ లను ధ్వంసం చేయడం జరిగిందని అన్నారు. ఉగ్రవాద చర్యలు చేయకుండా బలంగా సమాధానం ఇచ్చామన్నారు. ఈ క్రమంలో అనేక మంది వీరమరణం పొందారన్నారు. సింధూర్ లో పాల్గొని వీరమరణం పొందిన వారికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అని తెలిపారు. తడి చెత్తను ఆకుపచ్చ బుట్టలోపొడి చెత్తను బ్లూ రంగు బుట్టలో ప్రమాదకరమైన వస్తువులను ఎరుపు రంగు బుట్టలో అందజేయాలన్నారు. ఈ విధంగా అందజేయటం వలన వాటిని నిర్మూలించడం, మరలా ఉపయోగపడే విధంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా చేయకపోవడం వలన రాబోయే రోజుల్లో అతిపెద్ద సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ విషయంలో ప్రతి ఇల్లు, ప్రతి గృహిణి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడి చెత్తను కుల్లబెట్టి రైతులకు ఎరువులుగా ఇవ్వటం జరుగుతుందన్నారు. పొడి చెత్తను రీసైక్లింగ్ చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రమాదకర వస్తువులను సూదులు, మందులు, బ్యాటరీలు మొదలైనవి వీటిని పారిశుద్ధ్య కార్మికులకు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తో పాటు ఇటీవల పెహల్గాం గ్రామంలో యాత్రికలపై ఉగ్రదాడికి సంబంధించి నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయోత్సవరాలిని నియోజకవర్గంలో సింధూర్ తిరంగా ర్యాలీగా జరుపుకున్నామని తెలియజేశారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 74 సంవత్సరాలు గడిచినా అప్పటినుండి ఇప్పటివరకు పాకిస్తాన్ మన దేశం పై విషయం చిమ్ముతూనే ఉందని తెలిపారు . అభివృద్ధి చెందుతున్న భారతదేశం అభివృద్ధి చెందడానికి అభివృద్ధి చెందిన దేశంగా పిలవడానికి రాబోయే రోజుల్లో అగ్రరాజ్యాలలో మూడింటిలో ఒకటిగా అవతరించే పరిస్థితి ఉందని అందరికీ తెలుసన్నారు. ఇంత ప్రజాస్వామ్య విలువలతో ముందుకు పోయే దేశంలో అశాంతి అలజడి సృష్టించాలని నిత్యం ఉగ్రదాడులతో ప్రేరేపించి మన దేశం పై ప్రత్యామ్న యుద్ధాన్ని పాకిస్తాన్ ప్రేరేపిస్తుందన్నారు. వారు చేసిన ప్రతి చర్యను మన దేశ సైన్యం తిప్పికొడుతూనే ఉందన్నారు. ఇటీవల జరిగిన సంఘటన దేశంలోని ప్రజలందరినీ కలిచివేసిందన్నారు. 26 మంది అమాయక యాత్రికులను ఉగ్రవాదులు కాల్చి చంపామని అన్నారు . ఇటువంటి పరిస్థితుల్లో ఉగ్రదాడులను ప్రేరేపించిన పాకిస్తాన్ కు బుద్ధి చెప్పే క్రమంలో పాకిస్థాన్లోని ఉగ్రస్తావరాలను 23 నిమిషాల్లో ధ్వంసం చేయగలిగామన్నారు. భారతదేశం ఎప్పుడు యుద్ధం కోరుకోదని శాంతికాముఖ దేశమని ఆయన అన్నారు. ఎదుటివారు రెచ్చగొడుతూ దేశంలో అశాంతి నెలకొల్పినప్పుడు చూస్తూ ఊరుకోమని ఆయన తెలిపారు


## మెట్రో రైలు ప్రాజెక్టులపై ముందడుగు



విశాఖపట్టణం, మే 17, ఏపీలో మెట్రో రైలు ప్రాజెక్టులపై కీలక ముందడుగు పడింది. పలు విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి భేటీ అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో ఎండీ సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి కేఎఫ్ డబ్లు, ఏఎఫ్ డీ, ఏడీబీ, ఎన్డీబీ, ఏఐఐబీ, జైకా, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు హాజరయ్యారు. వీరంతా విజయవాడలో ప్రతిపాదిత మెట్రో కారిడార్స్ ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో విశాఖ మెట్రోకి 6వేల 100 కోట్లు, విజయవాడ మెట్రోకి 5వేల 900 కోట్ల రుణం సమీకరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ లో త్వరలో రెండు మెట్రో రైల్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. దీనికి సంబంధించి విశాఖ, విజయవాడలో మెట్రో రైల్ ఏర్పాటు చేయాలని గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆ తర్వాత ప్రభుత్వం మారిపోయింది. గత ఐదేళ్లు ఈ ప్రాజెక్ట్ గురించి ఎవరూ పట్టించుకోలేదు. తిరిగి చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో మెట్రో రైల్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. దీనికి సంబంధించి విదేశీ బ్యాంకులు లోన్లు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి. దీంతో త్వరలో మెట్రో రైలు పనులు ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి.మెట్రో రైల్ కార్పొరేషన్ అధికారులు దీనిపై దృష్టి పెట్టారు. విదేశీ బ్యాంకుల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. తక్కువ వడ్డీకి ఎవరైతే రుణాలు ఇస్తారో వారితో చర్చలు జరిపి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని ప్రాజెక్ట్ లను పూర్తి చేయాలని భావిస్తున్నారు. మెట్రో రైలు వెళ్లే ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతానికి మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు రుణాలు ఇచ్చేందుకు ఐఈచి, ంఈఆ, ంఆః, ఔఆః, ంఎః, ఏఎఅం, వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.దాదాపు 1200 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. విశాఖ మెట్రో రైలుకి 6100 కోట్లు, విజయవాడ మెట్రో రైలుకి 5వేల 900 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. తక్కువ వడ్డీకి ఎవరైతే లోన్ ఇస్తారో ఆ బ్యాంక్ ద్వారా తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జనసేన కోటాలో లింగమనేని

గుంటూరు, మే 17, ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ, జనసేనలు మంచి అవగాహనతో ముందుకు వెళుతున్నాయి. ఇకపై ఏపీలో ఖాళీ అయ్యే ప్రతి స్థానం కూటమి ఖాతాలోనే పడుతుంది. విపక్ష వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే రావడంతో ఇటు ఎమ్మెల్సీ, అటు రాజ్యసభ స్థానాలు దక్కే ఛాన్స్ లేదు. వచ్చిన వన్నీ కూటమి ఖాతాలోనే పడుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలు టీడీపీ, బీజేపీ ఖాతాలోనే పడ్డాయి. వైసీపీ నుంచి రాజీనామా చేసిన నలుగురు రాజ్యసభ పదవుల్లో రెండింటిలో తెలుగుదేశం పార్టీ, రెండింటిలో బీజేపీ దక్కించుకుంది. రాజ్యసభ స్థానాలు మాత్రం జనసేకు దక్కలేదు. అందుకే ఈ సారి ఖాళీ అయ్యే రాజ్యసభ స్థానంలో ఒకటి జనసేన ఖాతాలో పడనుంది. జనసేనకు ఇప్పటి వరకూ రాజ్యసభలో సభ్యులు లేరు. పార్లమెంటులో ప్రాధాన్యత ఉంది కానీ, రాజ్యసభలో జనసేన ప్రాతినిధ్యం లేకపోవడంతో ఈసారి ఖాళీ అవుతున్న స్థానంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ కన్నేశారని చెబుతున్నారు. వచ్చే ఏడాది జూన్ లో ఆంధ్రప్రదేశ్ నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అదానీ సన్నిహితుడు పరిమళ్ నత్వాని, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, సానా సతీష్ ల రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి. ఇందులో పరిమళ్ నత్వాన్ని స్థానంలో ఖాళీ అయ్యే రాజ్యసభ పదవిని బీజేపీకి ఇవ్వాలని నిర్ణయించారు. సానా సతీష్ కు తక్కువ కాలమే రాజ్యసభ పదవి ఉండటంతో ఆయనకు టీడీపీ నుంచి రెన్యువల్ చేసే అవకాశముంది. మరొక స్థానం మాత్రం టీడీపీ, బీజేపీలు తీసుకుని ఒకటి మాత్రం జనసేనకు ఇవ్వాలని నిర్ణయించారు. జనసేనకు కేటాయించిన స్థానంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త లింగమనేని రమేష్ కు ఇవ్వాలని ముందుగానే డిసైడ్ అయినట్లు తెలిసింది. లింగమనేని రమేష్ ఇటు చంద్రబాబుకు, అటు పవన్ కల్యాణ్ కు సన్నిహితుడు కావడంతో ఆయనకు జనసేన నుంచి రాజ్యసభ పదవి ఇవ్వాలని డిసైడ్ చేసినట్లు తెలిసింది. ఎన్నికల ముందు కూటమి ఏర్పాటులో కూడా లింగమనేని రమేష్ కీలకంగా వ్యవహరించారు. లింగమనేని రమేష్ గెస్ట్ హౌస్ లోనే చంద్రబాబు ఉంటున్నారు. అలాగే పవన్ కల్యాణ్ కు కూడా సన్నిహితుడిగా ఉండటంతో ఆయనకు పదవి ఇవ్వాలని ఫిక్స్ అయినట్లు తెలిసింది. అందుకే తన సోదరుడు నాగబాబును రాజ్యసభ పదవికి ఎంపిక చేయాలనుకుని తొలుత భావించినా లింగమనేని రమేష్ కు ఈ స్థానం రిజర్వ్ అవ్వడంతో నాగబాబుకు ఎమ్మెల్సీ ఇచ్చారంటున్నారు. మొత్తం మీద లింగమనేనిని రాజ్యసభకు పంపాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఫిక్స్ అయ్యారని చెబుతున్నారు.



# నేతలను నిలుపుకొనేది ఎలా

విజయవాడ, మే 17, వైసీపీ అధినేత జగన్ వరసగా సమావేశాలు పెడుతున్నప్పటికీ నేతలు మాత్రం పార్టీని వీడి వెళ్లిపోవడం ఆగడం లేదు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోతాడిపత్రి మున్సిపాలిటీ తప్ప దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు వైసీపీ పరమయ్యాయి. అయితే నాడు అధికారంలో ఉండటంతో పాటు క్యాడర్ కూడా పోటీ పడి పనిచేయడంతో అంతటి విజయం లభించింది. అదే సమయంలో మూడు చోట్ల జరిగిన గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం ఓటమిని చవి చూడాల్సి వచ్చింది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నాటికి పరిస్థితి పూర్తిగా అందరికీ అర్థమయింది. కూటమికి అనుకూల వాతావరణం ఏర్పడిందని, వైసీపీకి ఇబ్బందికరమైన పరిస్థితులు వచ్చాయన్న అంచనాలు వినిపించాయి. కానీ జగన్ మాత్రం గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను పెద్దగా పట్టించుకోలేదు. వన్ మ్యాన్ షోతో రెండోసారి విజయం సాధించాలని భావించారు. ఎవరు చెప్పినా తలకెక్కించుకోకపోవడంతోనే గత ఎన్నికల్లో పదకొండు స్థానాలకు పరిమితమయ్యారు. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత నేతలతో పాటు స్థానిక సంస్థల నేతలు కూడా ఒక్కరూ మిగలడ లేదు. ఇప్పటికే చాలా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలూ కూటమి పరమయ్యాయి. ఛైర్మన్లు, మేయర్లు వారంతట వారే స్వచ్ఛందంగా రాజీనామాలు చేస్తున్నారు. కూటమి అభ్యర్థి ఛైర్మన్ గానో, మేయర్ గానో ఎన్నిక కావడానికి అవసరరమైన మార్గాన్ని వారే సుగమం చేస్తున్నారు. కావాల్సినంత బలం ఉన్నప్పటికీ పార్టీ వీడే వారి సంఖ్య ఎక్కువగా ఉంది.ఇక స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఆపేందుకు వరసగా తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. వచ్చేది మన ప్రభుత్వమేనని, అప్పుడు కూడా పదవులు ఇతస్?మని భరోసా ఇస్తున్నారు. విశాఖ కార్పొరేటర్లతో సమావేశం అయి క్యాంపులకు తరలించినా చివరకు జగన్ మాటలను పెడచెవిన పెట్టి కార్పొరేటర్లు పార్టీని వీడి వెళుతున్నారు. జగన్ ఎంత నమ్మకంగా వచ్చేది మన ప్రభుత్వమేనని చెబుతున్నప్పటికీ ద్వితీయ శ్రేణి నేతలు విస్మరించడం లేదని అనడానికి ఇదొక నిదర్శనం అని చెప్పాలి. జగన్ సొంత జిల్లాలో కూడా నేతలు ఎవరూ ఉండటం లేదు. కడప మేయర్ ను ప్రభుత్వం తొలిగిస్తే, మేయర్ మున్సిపల్ ఛైర్మన్ మాత్రం తనంతట తానే తప్పుకున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచినా వారు సంతృప్తికరమైన పాలన అందించలేకపోయామని అంటున్నారు. తాము మేయర్ గా ఉన్నా, ఛైర్మన్లుగా ఉన్నా తమకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని, కనీసం తమ కార్పొరేషన్లకు, మున్సిపాలిటీలకు నిధులు కూడా జగన్ ఇవ్వలేకపోయారని, ఎన్నికల్లో తాము డబ్బు ఖర్చు పెట్టి గెలిచి కూడా నిధులు లేకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడ్డామని చాలా మంది అంటున్నారు. ఎక్కువ మంది నేతలు పార్టీని వీడి వెళ్లడానికి ఆర్థికపరమైన ఇబ్బందులే కారణమి అంటున్నారు. అందుకే జగన్ ఎంత బుజ్జగించినా తాము మాత్రం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు కూటమి పార్టీల వైపు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# దుర్గగుడిలో అడగడుగునా దోపిడీ

విజయవాడ, మే 17, (న్యూస్ పల్స్)బెజవాడ దుర్గమ్మ.. ఎంతోమందికి ఆరాధ్య దైవం. అమ్మవారి దర్శనం కోసం ఏపీలోని వివిధ జిల్లాల నుంచే కాకుండా.. వేరే రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. కానీ.. అమ్మవారి సన్నిధిలో దోపిడీ చూశాక ముక్కున వేలేసుకుంటున్నారు. కొండపైకి వెళ్లడం మొదలు.. కిందకు వచ్చేదాకా భక్తులను దారుణంగా దోచుకుంటున్నారు.విజయవాడ ఇంద్రకీలాద్రి.. ఎంతో పవిత్రమైన పుణ్యక్షేత్రం. కానీ ఇప్పుడు దోపిడీకి కేంద్రంగా మారిందనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా అక్కడ వ్యాపారులు, సిబ్బంది భక్తుల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొండపైకి ఎక్కడం మొదలు.. కిందకు దిగే వరకు.. ప్రతీచోట డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు అధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.అమ్మవారి కొండపైకి వెళ్లడానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు. కానీ.. అవి సరిపడా లేవు. ఎప్పుడో వస్తున్నాయి. ప్రస్తుతం ఎండాకాలం కావడంతో.. భక్తులు వేడికి తాళలేక.. ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. వారధి కింద నుంచి కొండపైకి వెళ్లడానికి సెవెన్ సీటర్ వాహనాలను నడుపుతున్నారు. వీటిల్లో ఎక్కించడానికి అక్కడ విధులు నిర్వహించే ఆలయ సిబ్బంది సహకరిస్తున్నారు. అటు ఘాట్ రోడ్డు ప్రారంభంలో ఉండే సిబ్బంది కూడా.. భక్తుల వాహనాలకు ఆంక్షలు పెడుతున్నారు. కానీ.. కొండపైకి వచ్చే ప్రైవేటు వాహనాలను మాత్రం ఆపడం లేదు. వీటిల్లో ఒక్కో భక్తుడి నుంచి రూ.20 వసూలు చేస్తున్నారుఏదోలా కొండపైకి వచ్చిన భక్తులు.. అక్కడా దోపిడీకి గురవుతున్నారు. సాధారణంగా రూ.20 ఉండే వాటర్ బాటిల్‌ను రూ.30కి విక్రయిస్తున్నారు. ఇందేటని ప్రశ్నిస్తే.. ఇష్టం ఉంటే కొనుక్కో.. లేదంటే లేదు.. అని గద్దిస్తున్నారు. కూల్ డ్రింక్స్ విక్రయాల పరిస్థితి గురించి చెప్పాల్సిన అవసరం లేదు. కొండపైన ఫొటోలు తీసేవారు కూడా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు.గతంలో మాదిరిగా కాకుండా.. అమ్మవారి కొండపైకి ఎక్కడానికి లిఫ్ట్ ఏర్పాటు చేశారు. వృద్ధులు, వికలాంగులు, చిన్న పిల్లలు, వారి తల్లిదండ్రులను లిఫ్ట్‌లో పైకి తీసుకెళ్లాలి. కానీ.. అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. డబ్బులు వసూలు చేసి.. లిఫ్ట్‌లో ఎక్కిస్తున్నారనే ఆరోపమలు ఉన్నాయి. ఇటు కొండపైనుంచి కిందకు దిగడానికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో బస్సులు సరిపోవడం లేదు. దీంతో ప్రైవేటు వాహన యజమానులు అక్కడికి వచ్చి.. భక్తులకు మాయమాటలు చెప్పి.. వాహనాల్లో ఎక్కిస్తున్నారు.ఇలా ప్రతీచోట.. భక్తులు దోపిడీకి గురవుతున్నారు. అక కొండపైకి ఎక్కాక.. గతంలో మాదిరిగా లేదు. ఏది ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. దర్శనం తర్వాత భక్తులు బయటకు రావడానికి కూడా సరైన మార్గం లేదు. లడ్డూ ప్రసాదం ఎక్కడ విక్రయిస్తారో తెలియక చాలామంది నిరాశతో వెనుదిరుగుతున్నారు. సిబ్బందిని అడిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వాపోతున్నారు.భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పిస్తారు. ఇక్కడైతే.. మామూలు దోపిడీ లేదు. ఒక్కో భక్తుడి దగ్గర ఆలయ అధికారులు రూ.40 తీసుకొని టోకెన్ ఇస్తున్నారు. కానీ.. తీరా అక్కడికి వెళ్లాక రూ.100 ఇస్తేనే తలనీలాలు తీస్తున్నారు. ఇవ్వకపోతే.. బూతులు తిడుతున్నారు. ఆగమాగం తలనీలాలు తీస్తున్నారు. పుట్టు వెంట్రుకలు అయితే.. ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారు.

## సమన్యాయం ఎక్కడ అంటున్న జనసైనికులు



విజయవాడ, మే 17, (న్యూస్ పల్స్)ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదవుల విషయంలో అందరికీ సమాన న్యాయం చేయలేకపోతున్నారంటున్నారు. కేవలం కొందరికే పదవులు దక్కడంతో మిగిలిన వారు నిరాశ నిస్పృహలకు లోనవుతున్నారు. పార్టీ నాయకత్వంతో టచ్ లో ఉన్నావారితో పాటు ఎంపిక చేసిన కొందరికే నామినేటెడ్ పదవులు లభిస్తున్నాయంటున్నారు. ఇప్పటి వరకూ భర్తీ అయిన పోస్టుల్లో బీసీలకు, శెట్టి బలిజ సామాజికవర్గాలకు దక్కింది తక్కువేనని అంటున్నారు. ఎక్కువగా కాపు సామాజికవర్గానికి చెందిన నేతలకే పదవులు ఇవ్వడాన్ని కొందరు తప్పుపడుతున్నారు. గత ఎన్నికల్లో అన్ని సామాజికవర్గాలు కలసి పని చేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందన్న విషయాన్ని గుర్తుకు తెస్తున్నారు. గత ఎన్నికల్లో కూటమిగా ఏర్పడినప్పటికీ తమకు టిక్కెట్లు దక్కకపోయినా తాము చెప్పిన వారికి సీట్లు రాకపోయినా పార్టీ కోసం, పవన్ కల్యాణ్ కోసం పనిచేశామని అయితే అధికారం లోకి వచ్చిన తర్వాత మాత్రం పవన్ కల్యాణ్ జనసేన పార్టీ కార్యాల యం చుట్టూ ప్రదిక్షిణలు చేసే వారికే ప్రాధాన్యత ఇస్తున్నారన్న అసహనం ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తూర్పు గోదావరి జిల్లాల్లో నామినేటెడ్ పదవుల భర్తీ మిగిలిన సామాజికవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. కాపు సామాజివర్గమే గత ఎన్నికల్లో గెలిపించలేదని, కులాలు, మతాలకు అతీతంగా పనిచేయబట్టే అంతటి అద్భుతమైన విజయాన్ని సాధించామని అంటున్నారు. సోషల్ మీడియాలోనూ ఎక్కువగా ఈ ఎంపికపై వ్యతిరేకంగా పోస్టులు కనిపిస్తున్నాయి.. పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ మాటలు ఆచరణలో కనిపించడం లేదంటున్నారు. నిజంగా క్షేత్రస్థాయిలో పని చేసిన వారికి పదవులు ఆశించకుండా పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షతోనే కసితో పనిచేశామని చెబుతున్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత పదవుల భర్తీ చూసిన వారికి ఎవరికైనా కాపులకు అధిక ప్రాధాన్యత మిస్తున్నట్లు స్పష్టంగా కనిపించడంతో మిగిలిన సామాజికవర్గాలు కొంత గుర్రుగా ఉన్నాయి. అయితే భర్తీ కావాల్సిన పోస్టులు చాలా ఉన్నాయని,దశలవారీగాఅందరికీఅవకాశంకల్పిస్తామనిపార్టీ నాయకత్వంచెబుతుంది. మొత్తం మీద పదవుల పంపకం మాత్రం జనసేన పార్టీలో కాక రేపుతుంది.వన్ బై వన్ వరసగాఅందరికీ పోస్టులు దక్కుతాయని పవన్ కల్యాణ్ హామీ ఇస్తున్నారు. అంతవరకూ ఓపిక పట్టాలని కోరుతున్నారు.

## మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా ఛేధించిన వేదాయపాలెం పోలీసులు

నెల్లూరు.,మే 6న హత్యకు గురైన గొల్లపల్లి చిన్నయ్య కేసును వేదాయపాళెం పోలీసులు ఎంతో చాకచక్యంగా ఛేధించారు. ఫైనాన్షియల్ గొడవలు కారణంగానే చిన్నయ్యని సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడించారు.గొల్లపల్లి చిన్నయ్య అలియాస్ చిన్నను సరస్వతి వెంకటేశ్వర్లు హత్య చేసినట్లు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. మృతుడు ప్రభుత్వ ఉద్యోగస్తులకు లోన్లు ఇప్పిస్తూ, ఫైనాన్స్ వ్యాపారం చేసేవారన్నారు. ముద్దాయి పేరు మీద తీసుకున్న లోను నగదుతో వ్యాపారం చేద్దామని మోసం చేయడం, ఇఓఎలను మృతుడు కట్టకుండా హేళనగా మాట్లాడడంతో పథకం ప్రకారమే చిన్నయ్యని హత్య చేసినట్లు విచారణలో రుజువైందన్నారు. మిస్టరీ హత్య కేసును చాకచక్యంగా ఛేధించిన వేదాయపాలెం పోలీసుల్ని ఆయన అభినందించి రివార్డులు అందచేశారు. నెల్లూరులోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ లో నిందితుడు వెంకటేశ్వర్లును మీడియా ఎదుట హాజరుపరచి కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు.

# ఉద్యోగుల బదిలీకి మార్గదర్శకాలు...

విశాఖపట్టణం, మే 17, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదలయ్యాయి. మే 16 నుంచి జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న ఆంక్షల్ని సడలించారు. ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ఏపీలో ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు విడుదల

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 2వ తేదీ వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు.ఏపీలో జూన్ 3వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మే 16 నుంచి జూన్ 2లోగా బదిలీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. తాజా బదిలీల నుంచి ఉపాధ్యాయులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బందిని మినహాయించారు.

మే 31వ తేదీ నాటికి ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా వారు పనిచేసే స్థానాల నుంచి బదిలీ కావాల్సి ఉంటుంది. ఐదేళ్లు పూర్తికాని ఉద్యో గులు కూడా బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.ఏడాదిలోపు అంటే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులను బదిలీ చేయరు. వారు ఐదేళ్ల పదవీ కాలం పూర్తి చేసుకున్నా ప్రస్తుత స్థానంలోనే కొనసాగిస్తారు. రిటైర్మెంట్ దగ్గర పడిన అభ్యర్థులు స్వయంగా కోరుకున్నా, పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.

ఉద్యోగి బదిలీ కోసం ఒక చోట అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్నియూనిట్‌గా పరిగణిస్తారు. ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం గ్రామంలో ఎక్కడ ఏ స్థాయిలో పనిచేసినా ఒకే యూనిట్‌గా పరిగణిస్తారు.ఒకే కార్యాలయం అనే నిర్వచనం ఐదేళ్ల నిబంధనకు వర్తించదు.

ఉద్యోగుల బదిలీల్లో కంటి చూపు సమస్యలు ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ఇస్తారు.మానసిక వైకల్యం ఉన్న పిల్లల్ని కలిగి ఉన్న ఉద్యోగులకు వారికి వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్న నగరం, పట్టణానికి బదిలీ కోరితే ప్రాధాన్యమిస్తారు.గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

ఉద్యోగితో పాటు , ఉద్యోగి జీవిత భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు. కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.

పదోన్నతిపై బదిలీ తప్పనిసరి

పదోన్నతి పొందాల్సిన ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు.బదిలీ కావాల్సిన స్థానంలో పదోన్నతికి సంబంధించిన పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు.ఉద్యోగి స్వయంగా బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవ కాశం కల్పించవచ్చు.

దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగు లైతే, వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండే చోట్ల నియమించేలా బదిలీ చేయాలి.

ఏజెన్సీలకు ప్రాధాన్యత..

నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం, ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని మార్గ దర్శకాల్లో సూచించింది. ఐటీడీఏల్లో ఉద్యోగుల బదిలీలు పూర్తైన తర్వాత నాన్-ఐటీడీఏ పోస్టులు నింపాలి. ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ క్యాడ ర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారిని ఎంపిక చేసుకున్న స్టేషన్ కు బదిలీ చేయొచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాల్సి ఉంటుంది.

ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్ళు పని చేసిన కాలాన్ని అవరోహణ క్రమంలో పరిగణలోకి తీసుకుని ఏజెన్సీ ప్రాంతాలకు బదిలీ చేయాలి.

# అధికారులపై మంత్రులు గుర్రు...

హైదరాబాద్, మే 17 తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులకు, ఉన్నతాధికారులకు మధ్య అంతగా పొసగడంలేదన్న వార్తలు విన్పిస్తున్నాయి. మంత్రులు, అధికారుల మధ్య ఎక్కడా సమన్వయం కుదరడంలేదన్న వార్తలు ఇప్పుడు సచివాలయ వర్గాల్లో హాట్ టాపిగ్గా మారాయి. మంత్రుల సూచనల మేరకు పని చేయాల్సిన ఉన్నతాధికారులు నిబంధనల సాకుతో వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న టాక్ వినిపిస్తోంది.పదిమంది మంత్రుల్లో మెజారిటీ మంత్రులకు ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయన్న గుసగుసలు సచివాలయ వర్గాల్లో వినిపిస్తున్నాయ్..మంత్రులుగా ఉన్న తమ మాట కూడా తమ శాఖ అధికారులే వినకపోతే ఇంకెవరి మాట వింటారంటూ అమాత్యులు ఫైర్ అవుతున్నారట. మంత్రులు–అధికారులు పాలు, నీళ్లలా కలిసిపోయి పరిపాలనను పరుగులు పెట్టించాల్సింది పోయి?ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఇద్దరి మధ్య గ్యాప్ రోజు రోజుకి పెరిగిపోతుందట.దీంతో కొంతమంది మంత్రులు..తమ తమ పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులపై ఏకంగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. సంక్షేమ పథకాలు, వాటి అమలు కోసం ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. సంక్షేమ పథకాలపై, పాలనలో తమ మార్కు వేసుకునేలా మంత్రులు పావులు కదుపుతున్నా అధికారులు మాత్రం..అమాత్యుల ఆదేశాలను ఎక్కడికక్కడ బ్రేకులు వేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయా శాఖల్లో గుస గుసలు విన్పిస్తున్నాయి.ప్రభుత్వ ప్రాధాన్యతలు ఒకటైతే అధికారుల ప్రాధాన్యతలు మరోలా ఉంటుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తుందన్న చర్చ సచివాలయవర్గాల్లో జరుగుతోంది. ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్ కనీసం సంబంధిత మంత్రి సీతక్కకి సమాచారం ఇవ్వకుండా టెండర్లను రద్దు చేయడం ఇప్పుడు హాట్ హాట్ గా మారింది. ఈ విషయం తెలిసిన మంత్రి సీతక్క?సదరు అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.అయితే ఆది తనకు సంబంధం లేదని .. పై అధికారులు నిర్ణయం తీసుకున్నారంటూ సదరు అధికారి చెప్పినట్లు తెలిసింది . ఇక టూరిజం పాలసీ విషయంలోను సంబంధిత శాఖ మంత్రికి తెలియకుండానే పాలసీలో మార్పులు చేయడంతో పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆశాఖ ఉన్నతాధికారిపై అసహనం వ్యక్తం చేశారనే టాక్ అప్పట్లో వినిపించింది .. అటు ఎక్సైజ్ శాఖలోనూ నిబంధనలను బూచిగా చూపిస్తూ అధికారులు మంత్రి మాట వినడం లేదట .. ఇక ఆర్ ఉఅండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇటీవల కొన్ని పనులను చేసిపెట్టాలని ఆదేశించినా సదరు ఉన్నతాధికారి ఆ పనులు చేయడం సాధ్యంకాదని మంత్రి ముందే స్పష్టం చేశారట.ఫలానా పని చేయాలని తాను చెప్పినా అధికారి సాధ్యంకాదని చెప్పడంతో మంత్రి సైతం సైలెంట్ గా ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని తెలుస్తోంది. ఇక ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు కూడా తన శాఖల పరిధిలోని ఓ ఉన్నతాధికారికి ఎలాంటి ఆదేశాలు ఇవ్వాలన్నా .. ఆయన ఎప్పుడు ఎలా రియాక్ట్ అవుతారో అర్థం కాక తల పట్టుకుంటున్నారట ? అటు ఇరిగేషన్ శాఖలో కూడా ఉన్నతాధికారి వ్యవహరించిన తీరు గతంలో చర్చనీయాంశంగా మారిందట.సదరు అధికారి కి మంత్రి కాల్ చేసినా రెస్పాండ్ కాకపోవడం అప్పట్లో హాట్ టాపిక్ గా మారింది .. ఇదంతా ఒక ఎత్తైతే మరికొందరు మంత్రులు తమ శాఖ అధికారులకు ఇతర మంత్రులెవరూఎలాంటి ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోవద్దని హుకుం జారీ చేస్తున్నారట .. దేనితో ఆయా శాఖలా ఉన్నతాధికారులెవరూ ఇతర మంత్రుల కాల్స్ కూడా అటెండ్ అవ్వడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయిమంత్రులు, అధికారులు సమన్వయంతో కలిసి పని చేస్తేనే అప్పుడప్పుడూ సమస్యలు పరిష్కరం కావడంలో కొంత జాప్యం జరుగుతుంటుంది. కానీ అధికారులు, మంత్రుల మధ్య అసలు సమన్వయమే లేకుండా వ్యవహరిస్తుండడంతో ఆ ప్రభావం పాలనపై స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా కొంతమంది ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అమాత్యులు కూడా వారి తీరుపై ఎలా వ్యవహరించాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.అంతేకాదు?తమ తమ పేషీల్లో కొన్ని ఫైల్స్ క్లియరెన్స్ కూడా తమ అనుమతి, ప్రమేయం లేకుండా నేరుగా సీఎంవో కార్యాలయంతోనే కొందరు అధికారులు సంప్రదిస్తు క్లియర్ చేసుకోవడంపైన కూడా మంత్రులు తీవ్ర ఆగ్రహం తో తమలో తామే గింజుకుంటున్నారట.తమ పేషీల్లోనే పనిచేస్తూ తమకే తెలియకుండా నేరుగా సీఎంవో ఆఫీసు నుంచే ఉన్నతాధికారులు పనిచేస్తుండడాన్ని అమాత్యులు జీర్ణించులేకపోతున్నారట.. ఓ మంత్రి పని తీరుపై ఫిర్యాదులు రావడంతో ఆ శాఖ ఫైల్స్ ను సీఎం రేవంతే నేరుగా పరిశీలిస్తున్నారన్న టాక్ సచివాలయవర్గాల్లో కలకలం రేపుతోంది ? అయితే తమ తమ శాఖలపై అమాత్యులు పట్టు సాధించకపోవడంతోనే అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. ఏదేమైనా ఈ వ్యవహారం మాత్రం సచివాలయం లో తీవ్ర చర్చకు దారితీస్తుందిమరి ఇప్పటికైనా మంత్రుల పేషీల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులు మినిస్టర్స్ ఆదేశాలను పాటిస్తారా? లేక ఎప్పటిలాగే డోంట్ కేర్ అనే రీతిలోనే ఉంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మంత్రుల మాట వినని అలాంటి ఉన్నతాధికారులపై సీఎం రేవంత్ ఎలాంటి స్టెప్స్ తీసుకోబోతున్నారనేది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## అన్ని సంక్షేమ కార్యక్రమలు కొనసాగించాలి : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మే 17 : గత కేసీఆర్ ప్రభుత్వం పేద ప్రజల అవసరాలను గుర్తించి షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి వంటి వివిధ పథకాలను ప్రవేశ పెట్టిందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి సంబంధించి మారేడ్‌పల్లి, ముషీరాబాద్ మండలాలకు చెందిన 255 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను సీతాఫల్ మండి చౌరస్తాలో పద్మారావు గౌడ్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి సంబంధించి చేసిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి హోదాలోని వ్యక్తి



ప్రభుత్వం వద్ద నిధులు లేవని పదే పదే పేర్కొనడం సరికాదని పద్మారావు గౌడ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో నిరంతరం తాము ప్రజలకు అండగా నిలుస్తున్నామని, సీతాఫల్ మండిలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే పద్ధతిని పద్ధతిని పాటిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలకు, ప్రజలకు తాము అండగా నిలుస్తామని, ఏ అవసరానికైనా ప్రజలు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు.మారేడుపల్లి మండలానికి చెందిన 159 మందికి, ముషీరాబాద్‌కు చెందిన 96 మందికి రూ.2.55 కోట్ల మేరకు విలువజేసే చెక్కులను పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా పంపిణీ చేశారు. మారేడుపల్లి ఎమ్మార్వో భీమయ్య గౌడ్, ముషీరాబాద్ ఎమ్మార్వో ప్రతాప్ సింగ్, వెంకట లక్ష్మి, కార్పొరేటర్లు హేమ, శైలజ, ప్రసన్న లక్ష్మి , సునీత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆప్‌కు 13 మంది రెబల్ కౌన్సిలర్లు రాజీనామా.. కొత్త పార్టీ ప్రకటన

హైదరాబాద్, మే 17, (న్యూస్ పల్స్) ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ంంఖ) ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఆ షాక్ నుంచి తేరుకోకముందే ఆ పార్టీకి ఇప్పుడు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన దాదాపు 13 మంది ఢిల్లీ కౌన్సిలర్లు ఆప్‌కు రాజీనామా చేశారు. ఇందులో రెబల్ కౌన్సిలర్లు ముఖేష్ గోయల్ కూడా ఉన్నారు.ఆయన నాయకత్వంలో వీరంతా థర్డ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ పేరును కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. 'ఇంద్రప్రస్థ వికాస్' పేరుతో పార్టీని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గోయెల్ ఆదర్శ్ నగర్ నియోజకవర్గం నుంచి ఆప్ టికెట్‌పై పోటీ చేసి ఓటమి చవిచూశారు.ఇక రాజీనామా చేసిన రెబల్ కౌన్సిలర్లలో.. ముఖేష్ గోయల్, హేమంచంద్ గోయల్, దినేష్ భరద్వాజ్, హిమానీ జైన్, ఉషా శర్మ, సాహిబ్ కుమార్, రాఖీ కుమార్, అశోక్ పాండే, రాజేష్ కుమార్, అనిల్ రాణా, దేవేంద్ర కుమార్, హిమానీ జైన్ ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికలకు ముందు వీరంతా కాంగ్రెస్‌ను వీడి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఇక 25 ఏళ్లుగా మున్సిపల్ కౌన్సిలర్‌గా పనిచేసిన గోయెల్.. 2021లో కాంగ్రెస్‌ను వీడి ఆప్‌లో చేరారు. మరోవైపు మూడు నెలల క్రితమే ఆప్‌కు చెందిన ముగ్గురు




కౌన్సిలర్లు అనితా బసోయ, నిఖిల్ చప్రానా, ధరమ్‌వీర్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో 13 మంది కౌన్సిలర్లు రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది.

## 'అతనొక డర్టీ పోలీస్ అధికారి'.. ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్‌పై ట్రంప్ ఫైర్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను చంపేస్తామని అర్థం వచ్చే కోడ్‌తో ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ బెదిరింపులకు పాల్పడటంపై ట్రంప్ స్పందించారు. తన హత్యకు కుట్ర పన్నిన కామీ ఒక 'బ్యాడ్ కాప్ ' అని మండిపడ్డారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.'జేమ్స్ కామీకి ఆ కోడ్ అర్థం కచ్చితంగా తెలుసు. అతను తనను హత్య చేయాలనుకున్నాడనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. కామీ సమర్థుడు కాకపోవచ్చు. కానీ ఆ కోడ్ అర్థం తెలుసుకునే తెలివి ఉంది. కామీ దేశాధ్యక్షుడిని చంపేందుకు పిలుపునిచ్చాడు. అతడు ఒక డర్టీ కాప్ (చెడ్డ పోలీస్ అధికారి)' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా జేమ్స్ కామీ '86 47' అనే కోడ్‌ను ఇన్‌స్టాలో పెట్టి, డిలీట్ చేశారు. అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం అనే అర్థం వచ్చేలా ఆ రహస్య కోడ్ ఉందని అధికారులు తెలిపారు. దాంతో అతడి చర్యలపై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయి.కాగా తన పోస్టుపై కామీ స్పందిస్తూ.. తాను బీచ్‌వాక్ చేస్తున్న సమయంలో చూసిన షెల్ల చిత్రాన్ని పోస్ట్ చేశానని తెలిపారు. ఆ పోస్టును అధికారులు తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. ఆ నెంబర్లను హత్యలు చేయడానికి ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టంచేశారు. పోస్టు పెట్టాక తనపై అసంబద్ధమైన ఆరోపణలు రావడంతో దాన్ని డిలీట్ చేసినట్లు వెల్లడించారు. కామీ పోస్టుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కామిని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా తెలుపుతోంది.ఇదిలావుంటే గతంలోనూ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి. గత ఏడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా పెన్సిల్వేనియాలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఒక దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. అప్పుడు ట్రంప్ కుడి చెవిపై గాయమైంది. అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వేగంగా స్పందించి ఆయనను కాపాడగలిగారు. తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్‌పామ్ బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఒక వ్యక్తి ఫెన్సింగ్ వద్దకు తుపాకీతో రావడాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి.అనంతరం కాల్పులు జరిపి అతడిని అరెస్టు చేశాయి. ఆ తర్వాత మరోసారి ట్రంప్ పాల్గొన్న ఒక సమావేశానికి దగ్గరగా ఉన్న ఒక కన్వెన్షన్ సమీపంలో మాస్క్ ధరించిన ఒక సాయుధ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆ వ్యక్తి బ్యాగులో ఐ-47 తుపాకీ ఉన్నట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. బ్యాగులో తూటాల మ్యాగజైన్‌ను కూడా గుర్తించినట్లు సమాచారం. దాంతో ట్రంప్ భద్రతను భారీగా పెంచినట్లు అధికారులు తెలిపారు

## మానవాళికి పాకిస్థాన్ ప్రమాదకరంగా మారింది : ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్: పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఆ దేశం మానవాళికి ప్రమాదకరంగా మారినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ చర్యల గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆల్ పార్టీ బృందాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాన్ని పేర్కొన్నారు.పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎలా అమాయకుల్ని చంపుతున్నారన్న విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం




ఉందన్నారు. పాక్ ఉగ్రవాదానికి భారత్ బాధిత దేశంగా నిలిచిందని, ఇప్పటి వరకు తమాషా చూశామని, జియా ఉల్ హక్ కాలం నుంచి ప్రజల్ని చంపేశారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే దౌత్యపరమైన అంశాలను తనకు ఇంకా వెల్లడించలేదన్నారు.ఇస్లామిక్ దేశమని చెప్పుకుంటున్న పాకిస్థాన్ తన చర్యల్ని మానుకోవాలన్నారు. భారత్‌లో సుమారు 20 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఈ విషయాన్ని కూడా ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు. ఇండియాను దెబ్బతీసి, మతఘర్షణలు రాజేసి, దేశ ఆర్థిక వృద్ధిని అడ్డుకోవాలని పాకిస్థాన్ భావిస్తున్నట్లు ఓవైసీ తెలిపారు. వాళ్లు తమాషా చేస్తున్నారని, వాళ్లు ఇలాంటి పనులు ఆపబోరని, కానీ పెహల్గామ్ దాడితో భారత్ తన సహనం కోల్పోయిందని ఓవైసీ అన్నారు.ఉగ్రవాదులకు ఆయుధాలు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, ఫైనాన్సింగ్ ద్వారా పాకిస్థాన్ మానవాళికి ప్రమాదంగా మారినట్లు ఓవైసీ తెలిపారు.

## బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం కృషి: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




రామంతాపూర్, మే 17 : మాజీ ఎమ్మెల్యే దివంగత నేత బండారు రాజిరెడ్డి బాటలో నడుస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డిని కోల్పోవడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇవాళ రామంతాపూర్ డివిజన్ పరిధిలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ నగర్‌లో వివిధ పార్టీల నాయకులు కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బండారి రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని.. ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. తాను తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు గంధం నాగేశ్వరరావు, సర్వ బాబు యాదవ్ పాలకూర శ్రీకాంత్ గౌడ్,ముత్యాల నరసింహ, సూరం శంకర్, సంపత్ రావు, గడ్డం రవికుమార్, మురళి గౌడ్, ధీటి మల్లయ్య, శ్రీనివాస్ యాదవ్ ,విజయ, బొబ్బల వెంకటరెడ్డి, వినోద్ ముదిరాజ్ , నరేష్ జంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్.. తొలగించాలని ఎమ్మెల్యే మాగంటి ఆదేశాలు




ఎర్రగడ్డ, మే 17 : ఎర్రగడ్డ డివిజన్ ఓల్డ్ సుల్తాన్ నగర్‌లోని బాబూ జగ్జీవన్ రాం కమ్యూనిటీ హాల్ వద్ద అతి తక్కువ ఎత్తులో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నది. స్థానికులతో పాటు ఆ మార్గంలో వెళ్లే వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. దీంతో స్థానికులు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌ను కలిసి సమస్య గురించి వివరించి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు లేఖ రాశారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించారు. సదరు లేఖను శనివారం డివిజన్ నాయకులు సంబంధిత అధికారికి అందజేశారు. ట్రాన్స్‌ఫార్మర్‌ను అక్కడ్నుంచి తొలగిస్తామని అధికారి పేర్కొన్నారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ, కె.మల్లేష్, దాసి శ్రీకాంత్, ప్రభాకర్, ఎ.రాజు, తరుణ్, రాజుసింగ్, రవి, గంట కిషన్, చందు, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిక్స్ విద్యుత్ మంత్రుల సమావేశానికి మనోహర్‌లాల్ ఖట్టర్




బ్రిక్స్ విద్యుత్ మంత్రుల సమావేశానికి భారత్ తరఫున కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల, విద్యుత్ శాఖల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ హాజరుకానున్నారు. ఈ నెల 19న బ్రెజిల్ దేశంలో బిక్స్ విద్యుత్ మంత్రుల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి భారత్ తరఫున ఖట్టర్ వెళ్తున్నారని కేంద్ర విద్యుత్ శాఖ శనివారం అధికారిక ప్రకటన చేసింది.గడిచిన దశాబ్ద కాలంలో విద్యుత్ రంగంలో భారత్ సాధించిన లక్ష్యాలను బ్రిక్స్ సమావేశంలో మనోహర్‌లాల్ ఖట్టర్ వివరించనున్నారు. దేశంలో 90 శాతం పెరిగిన విద్యుత్ సామర్థ్యం, పునరుత్పత్తి ఇంధనంలో నాయకత్వం, గ్రీన్ హైడ్రోజన్, జీవ ఇంధనాలు, అదేవిధంగా నూతన ఆవిష్కరణలు, సుస్థిరాభివృద్ధి తదితర అంశాలను బ్రిక్స్ మీట్‌లో ఖట్టర్ ప్రస్తావించనున్నారు.

## గాలి వానకు పుష్కరాల పందిళ్లు ధ్వంసం

జయశంకర్ భూపాలపల్లి,కాళేశ్వరంలో గాలివాన బీభత్సం సృష్టించింది. శుక్రవారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి సరస్వతి ఘాటు వద్ద ఏర్పాటుచేసిన చలవ పందిళ్లు, టెంట్లు నేలకొరిగాయి. ఫ్లెక్సీలు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సరస్వతి ఘాటుకు చేరుకొని పరిస్థితులను పరిశీలించారు.

# విపరీతమైన అలసట, కాళ్ళ మంటలు.. మీకీ సమస్య ఉన్నట్లే... జాగ్రత్త!



చాలామంది చిన్న పని చేసినా అలసిపోతుంటారు. అరికాళ్ళు మంటలు, నొప్పులు అంటూ తెగ బాధ పడుతూ ఉంటారు. చేతులు, కాళ్లు తిమ్మిరి వచ్చిందని, విపరీతంగా మరిచిపోతున్నాం అని తెగ బాధపడుతూ ఉంటారు. అయితే అటువంటి వారు ఖచ్చితంగా కొన్ని విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలి. తీసుకునే ఆహారంలో ఉన్న లోపాలను తెలుసుకొని, మన శరీరంలో విటమిన్ లోపాలు అర్థం చేసుకుని అందుకు తగినట్లుగా ఆహారాన్ని ప్లాన్ చేసుకోవాలి. ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త చాలామందికి కాళ్లు చేతులు తిమ్మిర్లు గా ఉండడం, సూదులతో పొడిచినట్టు నొప్పులుగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే ఈ సమస్య విటమిన్ బి 12 లోపం వల్ల వస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డయాబెటిస్ కంట్రోల్ లో లేనివారిలోనూ ఈ సమస్య వస్తుంది. ఈ సమస్య ప్రధానంగా నరాలకు సంబంధించిన సమస్యను కలిగి ఉంటుందని చెబుతున్నారు. ప్రతీదానికి అలసట ఫీల్ అవుతున్నారా? ఎవరైనా అరికాళ్ళలో, చేతులలో మండుతున్నట్టు అనిపిస్తే దానిని విస్మరించకూడదు అని వైద్యులకు చూపించవలసిన అవసరం ఉందని హెచ్చరిస్తున్నారు. చేతులకు, కాళ్లకు ఎటువంటి గాయాలు కాకుండా మంటగా అనిపిస్తే డాక్టర్లను సంప్రదించాలని చెబుతున్నారు. అంతేకాదు విటమిన్ బి12 లోపం కారణంగా చాలామంది నడుస్తున్నప్పుడు తడబడతారని చెబుతారు. కంటి నిండా నిద్ర పోయినా కూడా ఇంకా అలసటగానే ఉంటుందని, చిన్న చిన్న పనులు చేసి కూడా అలసిపోయినట్లు ఫీలవుతారని చెబుతున్నారు. బలహీనంగా, పాదాలు చల్లబడుతూ ఈ లక్షణాలు ఉంటేసమస్య అదే ఈ పరిస్థితులు దీర్ఘకాలికంగా కొనసాగితే ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో శరీరంలో రక్తప్రసరణ సరిగా లేకపోవడం వల్ల పాదాలు చల్లగా ఉంటాయని చెబుతున్నారు. చాలా బలహీనంగా ఉండడం, శ్వాస ఆడకపోవడం, తల తిరగడం, కళ్లు తిరగడం, చర్మ సమస్యలు, అలసట, గుండె దడ, ఏకాగ్రత లేకపోవడం వంటి అనేక సమస్యలు విటమిన్ బి12 లోపం వల్ల వస్తుందని చెబుతున్నారు. డయాబెటిస్ బాధితులు కొబ్బరినీళ్ళు తాగొచ్చా.. లేదా? విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యొద్దు విటమిన్ బి 12 లోపం ఉంటే పాదాలు పసుపు రంగులోకి మారుతాయని చెబుతున్నారు. పాదాలలో రక్త ప్రవాహం నిదానిస్తుందని ఫలితంగా నొప్పులు, సూదులతో గుచ్చినట్టు పోటు ఇబ్బంది పెడతాయని చెబుతున్నారు. కనుక విటమిన్ బీ 12 లోపాన్ని అసలే నిర్లక్ష్యం చెయ్యకూడదు. ఆహారంలో పుష్కలంగా విటమిన్ బీ 12 ఉండేలా చూసుకోవాలి, సమస్య తీవ్రమైతే వైద్యులను సంప్రదించాలి.

# ఎండాకాలంలో జుట్టుకు ఆయిల్ రాయాలా? వద్దా? నిపుణులు ఏమంటున్నారో తెలుసా..



ఈ రోజుల్లో చాలామందిని వేధించే సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. అయితే జుట్టుకి ఆయిల్ పెడితే వెంట్రుకలు ఊడిపోవు బలంగా ఉంటాయని తరచుగా పెద్దలు,నిపుణులు చెబుతుండటం మనం చూస్తుంటాం. వాస్తవానికి జుట్టుకు నూనె రాయడం వల్ల చాలా ఉపయోగాలే ఉంటాయి. అయితే ఎండాకాలంలో చాలామంది జుట్టుకు ఆయిల్ రాసుకోరు. సమ్మర్ లో చెమట, దుమ్ము, కాలుష్యం వల్ల జుట్టు జిడ్డుగా మారడం, నిర్జీవంగా తయారవడం, చిట్లడం వంటి సమస్యలు సాధారంగా వస్తుంటాయి. దుమ్ము,ధూళి, మట్టి సలుభంగా అంటుకుంటాయి. దీంతో ఆయిల్ రాయాలా వద్దా అనే సందేహం చాలామంది సందేహిస్తుంటారు. సమ్మర్ లో జుట్టుకి ఆయిల్ రాయాలా? వద్దా? వాస్తవానికి ఏ కాలమైనా సరే మీ జుట్టుకు నూనె రాయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో ఇది మరింత అవసరం అని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఎండ తాపానికి మీ జుట్టు బలహీనంగా మారుతుంది. అధిక చెమట,తేమ జుట్టు కుదుళ్లను బలహీనపరుస్తాయి. దీనికి తోడు సూర్య కిరణాల తాకిడి వల్ల జుట్టు పొడిబారి తన సహజత్వాన్ని కోల్పోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆయిల్ రాయడం జుట్టుకి ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. ఆయిల్ రాయడం వల్ల కలిగే ప్రయోజనాలు బలాన్నిస్తుంది నూనె మీ జుట్టు కుదుళ్లకు పోషణను అందించి..వాటిని బలంగా చేస్తుంది. తద్వారా జుట్టు రాలడం తగ్గుతుంది. మెరుపునిస్తుంది నెత్తికి ఆయిల్ రాయడం వల్ల మీ జుట్టు పొడిబారకుండా ఉంటుంది. ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందించి ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. మృదుత్వాన్నిస్తుంది ఎండాకాంలో గరుకుగా మారిన జుట్టును ఆయిల్ మృదువుగా చేస్తుంది. దువ్వెనతో సులభంగా దువ్వుకోవడానికి సహాయపడుతుంది. పెరుగుదలను ప్రోత్సహిస్తుంది సరైన నూనెతో మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు పెరుగుదలకు తోడ్పడుతుంది. హాని నుండి రక్షిస్తుంది ఆయిల్ ఒక పొరలా ఏర్పడి, దుమ్ము, కాలుష్యం, సూర్యకిరణాల యొక్క హానికరమైన ప్రభావాల నుండి మీ జుట్టును కాపాడుతుంది. ఏ ఆయిల్ మంచిది సమ్మర్ లో కొబ్బరి నూనె,ఆలివ్ ఆయిల్,విటమిన్ అ తో నిండి ఉండే బాదం నూనె జుట్టును మరింత ఆరోగ్యంగా ఉంచుందని..సమ్మర్ లో ఈ మూడింటిలో ఒకదాన్ని మీ జుట్టు రకాన్ని బట్టి ఎంచుకోవాలని నిపుణులు సూచించారు.

## ఈ ఫేస్ మాస్క్ రాసుకుంటే.. మీ ముఖం చందమామలా తళతళా మెరిసిపోతుంది, ఎలా చేసుకోవాలంటే?

ఈ ఎండా కాలంలో బయటకు వెళ్లడం తప్పదు. ఇలా బయటికి వెళ్ళినప్పుడు ఎండ కిరణాల ప్రభావంతో చర్మం చాలా వరకు దెబ్బతింటుంది. ఎండ వేడికి చర్మం నల్లబారడం, మొటిమలు, మచ్చలు రావడం వంటి సమస్యలు తరచూ ఎదురవుతుంటాయి. మార్కెట్‌లో దొరికే కెమికల్ ఆధారిత బ్యూటీ ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో పాటు చర్మానికి నష్టం కలిగించే ప్రమాదం కూడా ఉంది. అయితే మన ఇంట్లోనే లభించే సహజ పదార్థాలతో చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. అందులో బీట్‌రూట్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే బీట్‌రూట్, చర్మం ప్రకాశవంతంగా మారడంలోనూ అద్భుతంగా పనిచేస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని హైడ్రేట్ చేసి, మృదువుగా, నిగారింపుగా ఉంచుతాయి. ఇప్పుడు ఇంట్లోనే తక్కువ సమయంతో తయారు చేసుకునే బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌లను ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.. “అమృతాన్ని తలపించే దూద్ దులారి..ఈజీగా ఇలా చేసుకోండి” 1. బీట్‌రూట్–రోజ్‌వాటర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ ముక్కలను మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేయండి. వడకట్టి తీసిన రసంలో రెండు టేబుల్ స్పూన్లు రోజ్ వాటర్, ఒక టీ స్పూన్ నిమ్మరసం కలపండి. ప్రయోజనాలు: చర్మంపై మురికి తొలగిపోతుంది. “నేటి అదృష్ట రాశులు ఇవే.. సింహం,ధనస్సు సహా ఈ 5 రాశుల వాళ్లు డబ్బుతో నిండిపోతారు” నిమ్మరసం వల్ల మచ్చలు తగ్గుతాయి. రోజ్ వాటర్ చర్మాన్ని కూల్ చేసి, తేమను అందిస్తుంది. 2. బీట్‌రూట్–అలోవెరా జెల్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: బీట్‌రూట్ రసం తీసుకుని అందులో రెండు టేబుల్ స్పూన్లు అలోవెరా జెల్ కలపండి. మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసి 10–12 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగాలి. అలోవెరా జెల్ చర్మానికి తేమను అందించి, చల్లదనాన్ని కలిగిస్తుంది. బీట్‌రూట్ రక్త ప్రసరణను మెరుగుపరచి, సహజమైన వెలుగును చర్మానికి అందిస్తుంది. 3. బీట్‌రూట్–బాదం పౌడర్ ఫేస్ మాస్క్ తయారీ విధానం: రెండు టేబుల్ స్పూన్లు బీట్‌రూట్ రసం, ఒక టేబుల్ స్పూన్ బాదం పౌడర్, ఒక టేబుల్ స్పూన్ పచ్చిపాలు కలిపి పేస్ట్ చేసుకోండి. ముఖానికి మసాజ్ చేస్తూ అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చటి నీటితో కడగండి. ప్రయోజనాలు: బాదం పౌడర్ చర్మ మలినాలను తొలగిస్తుంది. పాలు చర్మాన్ని మృదువుగా చేస్తాయి. బీట్‌రూట్ చర్మానికి పోషణను అందించి, ప్రకాశాన్ని పెంచుతుంది. బీట్‌రూట్ ఫేస్ మాస్క్‌ల ప్రత్యేకతలు సహజ కాంతి: బీట్‌రూట్‌లో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి సహజమైన మెరుపు ఇస్తాయి. మొటిమల నివారణ: యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మొటిమలు, చర్మంపై ఏర్పడే మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. వృద్ధాప్య సూచనల తగ్గింపు: విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని యవ్వనంగా ఉంచుతుంది. రక్త ప్రసరణ మెరుగుదల: చర్మానికి ఉత్తమమైన ఆక్సిజన్ సరఫరా అందించి, ఆరోగ్యవంతమైన గ్లోను ఇస్తుంది. చిట్కా: ఈ మాస్క్‌లు వాడే ముందు ముఖం క్లీన్ చేయడం మర్చిపోకండి. వాడిన తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయడం వల్ల మరింత ఫలితాలు పొందవచ్చు. అలాగే బీట్‌రూట్ మాస్క్ వాడేటప్పుడు పాత దుస్తులు వేసుకోవడం మంచిది, ఎందుకంటే బీట్‌రూట్ మరకలు తొలగించడం కష్టం కావొచ్చు. మొత్తంగా, బీట్‌రూట్ సహజమైన చర్మ సంరక్షణకు ఒక మంచి పరిష్కారం. రోజువారీ బ్యూటీ రొటీన్‌లో ఈ సహజ మాస్క్‌లను చేర్చుకుంటే, కేవలం రెండు మూడు వారాల్లోనే మీ చర్మం తళతళ మెరుస్తుంది!



## టైప్ 5 డయాబెటిస్.. యువతకు దడ పుట్టిస్తుందిగా!





డయాబెటిస్.. ఇప్పుడు సమాజంలో సగానికి ఎక్కువమంది బాధపడుతున్న దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ బారిన పడినవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. నిర్లక్ష్యంగా ఉంటే డయాబెటిస్ మన ఆర్గాన్స్ ను పాడుచేస్తుంది. అనేక అనారోగ్య సమస్యలకు కారణమవుతుంది. అయితే ఈ డయాబెటిస్ టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ అనే రెండు రకాలు ఉంటుందని ఇప్పటివరకు అందరికీ తెలుసు. అయితే ప్రస్తుతం టైప్ 5 డయాబెటిస్ ఆందోళన కలిగిస్తుంది. ఆందోళన కలిగిస్తున్న టైప్ 5 డయాబెటిస్ ముఖ్యంగా టీనేజర్లను, యువతను టార్గెట్ చేసి ఈ టైప్ 5 డయాబెటిస్ వేధిస్తుంది అని తాజాగా ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని ధ్రువీకరించింది. థాయిలాండ్ రాజధాని అయిన బ్యాంకాక్ లో ఏప్రిల్ 7వ తేదీ నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ లో ఈ టైప్ 5 డయాబెటిస్ గురించి అధికారికంగా ప్రకటించడం జరిగింది. ప్రపంచంలో టైప్ 5 డయాబెటిస్ బాధితులు ఎందరో తెలుసా ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలకు చెందినవారు ఈ టైప్ ఫైవ్ డయాబెటిస్ బారిన పడుతున్నారని డయాబెటాలజిస్ట్ లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి ఈ టైప్ 5 డయాబెటిస్ వచ్చిందని ఒక అంచనా. ఇది పోషకాహార లోపంతో వస్తుందని చిన్న వయసులో సరైన పోషకాహారం లేని వారు బలహీనంగా ఉండేవారు టైప్ 5 డయాబెటిస్ బారిన పడుతున్నారని చెప్పారు. వీరికి ఇన్సులిన్ అవసరం లేదు టైప్ ఫైవ్ డయాబెటిస్ ఉన్నవారిలో ఇన్సులిన్ చాలా తక్కువగా ఉత్పత్తి అవుతుందని, వీరికి ఇన్సులిన్ ఇంజక్షన్లు ఇవ్వాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ఈ డయాబెటిస్ ను కంట్రోల్ చేయడానికి మెడిసిన్స్ కంపల్సరీ వాడాలని పేర్కొన్నారు. అయితే టైప్ 2 డయాబెటిస్ బాధితుల మాదిరిగా వీరి శరీరం ప్రతిస్పందించదు.

## శరీరానికి కాల్షియం ఎప్పుడు అవసరం? ఉదయమా లేక సాయంత్రమా?

మన ఎముకలు బలంగా ఉండాలంటే కాల్షియం అనేది అవసరం అని మనం చిన్నప్పటి నుంచి వింటూనే ఉంటాం. వాస్తవానికి ఎముకలు, దంతాల ఆరోగ్యానికి కాల్షియం ముఖ్యమైన మినరల్. మన శరీరంలో నిల్వ ఉండే మొత్తం కాల్షియంలో 99శాతం ఎముకలు,దంతాల్లోనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే కాల్షియం ప్రాముఖ్యత కేవలం ఎముకలకే పరిమితం కాదండోయ్.. కండరాల సంకోచానికి, నరాల సంకేతాల పనితీరుని కూడా మెరుగుపరటానికి కాల్షియం అవసరం. అనేక రకాల హార్మోన్లు, ఎంజైమ్స్ కార్యకలాపాలకు, మనకు ఎక్కడైనా గాయమైనప్పుడు రక్తం ఆగడానికి జరిగే ప్రక్రియలో కాల్షియం ఒక కీలకమైన పాత్ర పోషిస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది కాల్షియం లోపాన్ని అధిగమించడానికి ట్యాబ్లెట్లు తీసుకుంటున్నారు. అయితే వాటిని ఏ సమయంలో తీసుకోవాలో చాలా మందికి సరైన అవగాహన ఉండదు. సమయం ఎందుకు ముఖ్యం? ఎముకలు కాల్షియంను సమర్థవంతంగా గ్రహించడానికి సరైన సమయం చాలా ముఖ్యం. కొన్ని సమయాల్లో మనం తీసుకున్న కాల్షియం సరిగ్గా శోషించబడకుండానే జీర్ణవ్యవస్థ ద్వారా బయటకు వెళ్లిపోతుంది. మన శరీరం ఒకేసారి 500–600 మి.గ్రా కంటే ఎక్కువ కాల్షియంను గ్రహించలేదు కాబట్టి మీరు భోజనం తర్వాత వెంటనే 1000 ఎణ కాల్షియం సప్లిమెంట్ తీసుకుంటే అందులో దాదాపు సగం వృధా అయ్యే అవకాశం ఉంది. అందుకే కేవలం మోతాదుపై మాత్రమే దృష్టి పెట్టడమే కాకుండా ఎప్పుడు తీసుకుంటున్నాం అనే దానిపై కూడా శ్రద్ధ వహించడం చాలా అవసరం. ఃవబబి అనీనీఎతినిణ రాతిశ్రీ : వంటకు, ఆరోగ్యానికి ఉత్తమమైన 4 ఆయిల్స్ ఇవే! ఉదయం సమయం సరైనదేనా? చాలా మంది ఉదయం భోజనంతో పాటు కాల్షియం ట్యాబ్లెట్లు తీసుకుంటారు. ముఖ్యంగా కాల్షియంతో పాటు ఇతర విటమిన్లు కూడా ఉండే మల్టీవిటమిన్లను ఉదయం వేసుకునేవారు ఎక్కువ. అయితే ఈ ఉదయం సమయం అందరికీ అనుకూలంగా ఉండకపోవచ్చు. ఎందుకంటే మీ ఉదయపు ఆహారపు అలవాట్లు కాల్షియం శోషణకు ఆటంకం కలిగించవచ్చు.

## జిమ్ వద్దు, కఠిన ఆహారం వద్దు..డుబ్రో డైట్‌తో కొద్ది రోజుల్లోనే బరువు తగ్గండి!

ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న పెద్ద సమస్య అధిక బరువు. దీంతో బరువు తగ్గేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఫుడ్ తినడం తగ్గించడం, జిమ్ లో గంటల సేపు గడపడం, వాకింగ్ ఇలాంటి అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా కొందరికి బరువు తగ్గడం కలగానే మిగిలిపోతుంది. అయితే మీకు కూడా ఇలాంటి అనుభవమే ఎదురవుతుందా? జిమ్‌లో గంటల తరబడి కష్టపడినా, యోగా చేసినా, ప్రత్యేకమైన ఆహారాలు తీసుకున్నా ఆశించిన ఫలితం కనిపించలేదా? అయితే డుబ్రో డైట్ ఫాలో అవ్వండి. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గిపోవడం గ్యారెంటీ. డుబ్రో డైట్ అంటే ఏంటీ అమెరికన్ నటి హీథర్ డుబ్రో, ఆమె భర్త ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ టెర్రీ డుబ్రో ‘డుబ్రో డైట్’అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకొచ్చారు. ఈ డైట్ తో బరువు తగ్గొచ్చని వాళ్లు చెబున్నారు. ఈ డైట్ ముఖ్య సూత్రం ఇంటర్మిటెంట్ పాస్టింగ్‌అంటే ఒక నిర్దిష్ట టైం దాకా ఫుడ్ తినకుండా ఉండాలి. వారు చెప్పేదాని ప్రకారం ఈ డైట్ కేవలం బరువు తగ్గించడమే కాకుండా చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది. డుబ్రో డైట్ మూడు విభిన్న దశల్లో ఫస్ట్ స్టేజ్ – జంప్ స్టార్ట్ బరువు తగ్గించే ప్రయాణానికి ఇది తొలి అడుగు. ఈ దశలో ఆహార నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు రోజుకు కేవలం రెండుసార్లు మాత్రమే భోజనం చేయాలి. మొదటిది 16 గంటల ఉపవాసం తర్వాత.. రెండవది మొదటి భోజనం తర్వాత 8 గంటలకు. ఈ సమయంలో మీ శరీరం ఎనర్జీ కోసం నిల్వ ఉంచిన కొవ్వును వినియోగించడం ప్రారంభిస్తుంది..తద్వారా మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. అయితే ఈ దశలో చాలా మందికి తీవ్రమైన ఆకలి, నీరసం, చిరాకు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ శరీరాన్ని దీనికి మానసికంగా సిద్ధం చేసుకోవడం ముఖ్యం. రెండవ దశ ఈ దశలో ఉపవాసం,ఆహారం తీసుకునే సమయాల్లో కాస్త వెసులుబాటు లభిస్తుంది. మొదటి దశతో పోలిస్తే ఈ దశను ఎక్కువ కాలం పాటు కొనసాగించడం సులభం అవుతుంది. ఈ దశ ప్రధాన లక్ష్యం బరువు తగ్గడాన్ని కొనసాగిస్తూనే శరీరాన్ని ఒక క్రమమైన, సమతుల్య ఆహారపు దినచర్యకు అలవాటు చేయడం. ఈ సమయంలో ఆరోగ్యకరమైన కొవ్వులు (ఆలివ్ నూనె, అవకాడో వంటివి), ప్రోటీన్లు (గుడ్లు, చికెన్, చేపలు వంటివి) తక్కువ కార్బోహైడ్రేట్లు కలిగిన కూరగాయలకు (ఆకు కూరలు, బ్రకోలీ వంటివి) ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ ఆహారాలు ఆకలిని నియంత్రిస్తాయి,జీవక్రియను చురుగ్గా ఉంచడంలో సహాయపడతాయి. ఇడ్లీ, దోశ,పూరీ అక్కర్లేదు..ఉదయం గుప్పెడు శెనగలతో ఆరోగ్యానికి తిరుగులేని బలం! మూడవ దశ ఇది తుది, అతి ముఖ్యమైన దశ. ఇది మీ జీవనశైలిలో ఒక భాగంగా మారిపోతుంది. ఈ దశలో మీరు వారంలో కొన్ని రోజులు మాత్రమే ఉపవాసం ఉంటారు.. మిగిలిన రోజుల్లో సాధారణంగా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చు. ఈ దశ ముఖ్య ఉద్దేశ్యం మీరు ఇంతకు ముందు కోల్పోయిన బరువును తిరిగి పొందకుండా స్థిరంగా ఉంచుకోవడం. ఈ దశను అనుసరించడం చాలా సులభం. అంతేకాకుండా ఈ దశలో ఒక అప్త్రవజీబి ఆజీఎ కూడా ఉంటుంది.. అంటే వారంలో ఒకరోజు మీకు నచ్చిన ఆహారాన్ని కొద్ది మొత్తంలో ఆస్వాదించవచ్చు. ఇది మానసికంగా కూడా మిమ్మల్ని రిలాక్స్ గా ఉంచుతుంది. ఈ డైట్ బరువు తగ్గడానికి ఎలా సహాయపడుతుంది? డుబ్రో డైట్ చాలా మందికి బరువు తగ్గడానికి ఒక ప్రభావవంతమైన మార్గంగా నిరూపించబడింది. ముఖ్యంగా ఎవరైతే అప్పుడప్పుడు ఉపవాసం ఉండటానికి సిద్ధంగా ఉన్నారో వారికి ఇది బాగా పనిచేస్తుంది. ఈ ఆహార విధానం మీ శరీరంలోని ఇన్సులిన్ లెవల్స్ ను బ్యాలెన్స్ చేస్తుంది, తద్వారా శరీరం నిల్వ ఉన్న అదనపు కొవ్వును శక్తిగా మార్చి కరిగించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా ఈ డైట్ లో చక్కెర, ప్రాసెస్ చేసిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండటం వల్ల బరువు తగ్గడం మరింత సులభం అవుతుంది.




# నాని-సుజీత్.. ఓ టార్గెట్ సెట్టయ్యింది!



నాచురల్ స్టార్ నాని వరుస హిట్స్‌తో టాలీవుడ్‌లో దూసుకెళ్తున్నాడు. 'సరిపోదా శనివారం', 'హిట్ 3' సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాలు సాధిస్తూ, తన స్టార్‌డమ్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాడు. మే 1న వచ్చిన 'హిట్ 3' సినిమా రూ. 100 కోట్ల మార్క్‌ను దాటి, ఈ ఏడాది నాల్గవ అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు సినిమాగా నిలిచింది. శైలేష్ కొలను డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో నాని ఇంటెన్స్ కాప్ రోల్‌లో అదరగొట్టాడు. నాని రాబోయే సినిమా 'ది ప్యారడైజ్' కూడా భారీ డిమాండ్‌ను సొంతం చేసుకుంది. శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో రూపొందుతున్న ఈ చిత్రం 1980ల నేపథ్యంలో సాగే యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ కాంబోలో వస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా ఆడియో రైట్స్ ఇప్పటికే రూ. 18 కోట్లకు అమ్ముడుపోయినట్లు సమాచారం, ఇది సినిమాపై ఉన్న హైప్‌ను చూపిస్తోంది. తాజాగా నాని, డైరెక్టర్ సుజీత్ కాంబినేషన్‌లో రూపొందే సినిమా టార్గెట్ కూడా సెట్టయినట్లు తెలుస్తోంది. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ నవంబర్ 2025 నుంచి ప్రారంభం కానుందని సమాచారం. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ దసరా తర్వాత మొదలై, ఆ తరువాత షూటింగ్ దశకు సిద్ధం కానుంది. సుజీత్ నాఉ సినిమాకు ఫినిషింగ్ టచ్ ఇస్తున్న విషయం తెలిసిందే, ఈ సినిమాతో నానిని ఓ పవర్‌ఫుల్, మాస్ అవతార్‌లో చూపించనున్నాడని టాక్. ఈ సినిమాకు 'బ్లడీ రోమియో' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ సినిమా మొదట ఆఎఎ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించాలని ప్లాన్ చేసినప్పటికీ, బడ్జెట్ సమస్యలతో ఆ ప్రాజెక్ట్ వాయిదా పడింది. అయితే, నాని ఈ కథను ఎంతగా ఇష్టపడ్డాడంటే, సుజిత్ తో ఎలాగైనా సినిమా చేయాలని నిర్ణయించుకున్నాడు. కొత్త నిర్మాణ సంస్థ సపోర్ట్‌తో ఈ సినిమా ఇప్పుడు సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026లో విడుదల కానున్న ఈ సినిమా, నాని అభిమానులకు మరో యాక్షన్ ట్రీట్‌గా నిలవనుంది. మొత్తంగా, నాని వరుస హిట్స్‌తో దూసుకెళ్తున్న ఈ సమయంలో, సుజీత్‌తో కొత్త సినిమా షూటింగ్ నవంబర్‌లో మొదలవుతుండటం అభిమానులకు సంతోషకరమైన వార్త. 'ది ప్యారడైజ్', సుజీత్ సినిమాతో నాని 2026లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రచ్చ చేస్తాడో చూడాలి.



# 'హనుమాన్' నిర్మాత... బిగ్ మల్టీస్టారర్ ప్లాన్

తేజ సజ్జా, ప్రశాంత్ వర్మ కాంబోలో రూపొంది 2024 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'హనుమాన్' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. హనుమాన్ సినిమాతో నిర్మాత కె.నిరంజన్ రెడ్డి భారీ లాభాలు దక్కించుకున్నాడు. హనుమాన్ ఇచ్చిన జోష్‌తో వరుస ప్రాజెక్టలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు గాను ప్రయత్నాలు చేస్తున్నాడు. అందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు కూడా మొదలు పెట్టాడు. హనుమాన్ తర్వాత రెండు మూడు చిన్న సినిమాలను షురూ చేసిన నిర్మాత కె నిరంజన్ రెడ్డి త్వరలోనే ఒక భారీ మల్టీస్టారర్ సినిమాను పట్టాలెక్కించేందుకు గాను ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. అభిరుచి గల నిర్మాతగా నిరంజన్ రెడ్డి పేరు దక్కించుకున్నాడు. ముందు ముందు కూడా వైవిధ్యభరిత కమర్షియల్ సినిమాలను నిర్మించాలని ఆయన భావిస్తున్నాడట. ఆ క్రమంలో భాగంగా ఎన్నో కథలు విన్న నిర్మాత నిరంజన్ రెడ్డి ఎట్టకేలకు ఒక భారీ మల్టీ స్టారర్ కథకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని సమాచారం అందుతోంది. టాలీవుడ్ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం ప్రకారం విభిన్న చిత్రాల దర్శకుడిగా పేరు సొంతం చేసుకున్న విఐ ఆనంద్ దర్శకత్వంలో నిరంజన్ రెడ్డి సినిమాను నిర్మించేందుకు గాను రెడీ అవుతున్నాడు. వీరిద్దరి మధ్య ఇప్పటికే రెండు మూడు సార్లు చర్చలు జరిగాయని, కథ విషయంలో ఇద్దరి మధ్య ఒక ఒప్పందం కూడా జరిగిందనే వార్తలు వస్తున్నాయి. దర్శకుడు విఐ ఆనంద్ 2014లో హృదయం ఎక్కడున్నది సినిమాతో దర్శకుడిగా పరిచయం అయ్యాడు. ఆ సినిమా అంతగా ఆడక పోయినా వెంటనే సందీప్ కిషన్‌తో టైగర్ సినిమాను చేసే అవకాశం దక్కించుకున్నాడు. భారీ అంచనాల నడుమ వచ్చిన టైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ తర్వాత ఎక్కడికి పోతావు చిన్నవాడ సినిమాను రూపొందించాడు. నిఖిల్ హీరోగా నటించిన ఆ సినిమాకు విమర్శకుల నుంచి ప్రశంసలు దక్కాయి. సినిమా బాగుందే అంటూ చాలామంది సినిమా గురించి మాట్లాడారు. కథ, కాన్సెప్ట్ విభిన్నంగా ఉండటంతో పాటు థ్రిల్లర్ ఎలిమెంట్స్‌ను డీసెంట్‌గా డీల్ చేసిన విధానం బాగుందని అంతా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆ తర్వాత ఆనంద్ దర్శకత్వంలో ఒక్క క్షణం, డిస్కో రాజా, ఊరు పేరు భైరవ కోన సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కమర్షియల్‌గా బిగ్ సక్సెస్‌లు దక్కకున్నా దర్శకుడిగా ఆనంద్‌కి గుర్తింపు లభించింది. అందుకే ఆయన దర్శకత్వంలో నటించేందుకు యంగ్ హీరోలు ఆసక్తి చూపిస్తూ ఉంటారు. కనుక మల్టీస్టారర్ సినిమాను ఆనంద్ దర్శకత్వంలో నిర్మించేందుకు గాను నిర్మాత కె.నిరంజన్ రెడ్డి రెడీ అవుతున్నాడు. ఇప్పటికే ఇద్దరు ముగ్గురు హీరోలతో చర్చలు జరిగాయని, క్రేజ్ ఉన్న హీరోలను పట్టుకోవడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. త్వరలోనే ఈ మల్టీస్టారర్‌కి సంబంధించి పూర్తి వివరాలను దర్శకుడు విఐ ఆనంద్, నిర్మాత కె.నిరంజన్ రెడ్డి లు అధికారికంగా వెల్లడించే అవకాశాలు ఉన్నాయి.



# కింగ్ 100వ చిత్రంలో మిస్ ఇండియా?

కింగ్ అక్కినేని నాగార్జున తదుపరి లోకేష్ కనగరాజ్ – రజనీకాంత్ ల కూలీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమా ఆగస్టులో గ్రాండ్ గా విడుదలకు సిద్ధమవుతోంది. లోకేష్ తెరకెక్కించిన విక్రమ్ తరహాలో 'కూలీ' కూడా భారీ మ్యాజిక్ చేస్తుందని అందరూ ఉత్కంఠగా వేచి చూస్తున్నారు. ఇదే సమయంలో నాగ్ తన 100వ సినిమాకి ఘనంగా ప్లాన్ చేస్తున్నారన్న సమాచారం ఉంది. అయితే ఇంతలోనే కింగ్ తో మిస్ ఇండియా వరల్డ్ 2023 విజేత నందిని గుప్తా ఒక ఫోటో క్లిక్ లో కనిపించడం రకరకాల ఊహాగానాలకు దారితీసింది. రాజస్థాన్‌లోని కోటకు చెందిన 21 ఏళ్ల నందిని గుప్తాకు తదుపరి వెండితెర ఆఫర్ క్యూలో ఉందని అందరూ ఊహాగానాలు సాగిస్తున్నారు. అది కూడా నాగార్జున లాంటి టాప్ హీరో సరసన ఈ బ్యూటీ అవకాశం అందుకుందని భావిస్తున్నారు. నాగ్ గతంలో సుస్మితాసేన్, ఐశ్వర్యారాయ్ లాంటి అందాల భామలకు తన సినిమాల్లో అవకాశాలు కల్పించారు. ఇప్పుడు మరో మిస్సుకి అవకాశం కల్పించడం ఖాయమైందని అంతా ఊహాగానాలు సాగిస్తున్నారు. అయితే మిస్ నందిని జాక్ పాట్ అందుకుందా లేదా? అన్నది ఇప్పుడే కన్ఫామ్ గా చెప్పలేం. దీనిపై ఇంకా అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. థియేటర్లకు కొత్త ఊపిరి? ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న 72వ మిస్ వరల్డ్ పోటీలలో గర్వంగా ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా భారతదేశానికి మిస్ వరల్డ్ కిరీటాన్ని తీసుకురావడానికి ఒక ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 2003లో జన్మించిన నందిని రాజస్థాన్‌లోని కోటాలో నిరాడంబరమైన వ్యవసాయ కుటుంబంలో జన్మించిన బ్యూటీ. అందమైన గ్రామీణ వాతావరణంలో పెరిగిన నందిని ఆవాలు, చిరుధాన్యాల పొలాలలో ఆడుకుంటూ గడిపింది. కోటలోని సెయింట్ పాల్స్ సీనియర్ సెకండరీ స్కూల్ నుండి ముంబైలోని లాలా లజపత్ రాయ్ కాలేజీలో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ వరకు విద్యా ప్రయాణం సాగింది. పదేళ్ల వయసుకే మిస్ ఇండియా కావాలనే పంతంతో నందిని ఉండేది.




# వార్ 2... బాబు బర్త్‌డేకి పెద్దగానే!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ బాలీవుడ్‌లో 'వార్ 2' సినిమాతో ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెల్సిందే. ఆర్ఆర్ఆర్ సినిమాలో కొమురం భీమ్ పాత్రలో నటించడం ద్వారా పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్‌డం దక్కించుకున్న ఎన్టీఆర్ ఆ మధ్య వచ్చిన దేవర సినిమాతోనూ హిందీ ప్రేక్షకులను మెప్పించాడు. తన డాన్స్, యాక్టింగ్‌తో నార్త్ ఇండియాలోనూ అభిమానులను ఏర్పర్చుకున్న ఎన్టీఆర్ ఇప్పుడు నేరుగా హిందీ సినిమాలో నటించడంతో అంచనాలు భారీగా పెరిగాయి. పైగా బాలీవుడ్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ 'వార్ 2' సినిమాలో నటిస్తున్న కారణంగా అంచనాలు మరింత పెరిగి పోయిన విషయం తెల్సిందే. ఈ నేపథ్యంలో వార్ 2 ఫస్ట్ లుక్ కోసం ఫ్యాన్స్ కళ్లల్లో వత్తులు వేసుకుని మరీ ఎదురు చూస్తున్నారు. వార్ 2 సినిమాను ఈ ఏడాది ఆగస్టులోనే విడుదల చేయడం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. విడుదల తేదీ దగ్గర పడుతున్నా ఇప్పటి వరకు ఫస్ట్‌లుక్ విడుదల చేయక పోవడం పట్ల అభిమానులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ వార్ 2 అప్‌డేట్ కోసం దాదాపు ఏడాది కాలంగా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటి వరకు కనీసం ఎన్టీఆర్ లుక్ ఎలా ఉంటుంది అనేది కూడా లీక్ కాకుండా జాగ్రత్త పడ్డారు. అందుకే ఫస్ట్ లుక్ విషయమై చాలా ఆసక్తి ఉంది. ఎట్టకేలకు ఎన్టీఆర్ వార్ 2 లుక్ రివీల్‌కి ముహూర్తం ఖరారు అయింది. ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా మే 20న వార్ 2 నుంచి స్పెషల్ సర్‌ప్రైజింగ్ వీడియోతో పాటు పోస్టర్ కూడా రాబోతుందని బాలీవుడ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది.ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా నుంచి కూడా అప్డేట్ రాబోతుంది. ప్రశాంత్ నీల్ మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయింది. కనుక పోస్టర్ విడుదల చేసే అవకాశం ఉంది. గ్లిమ్స్ వీడియోను షేర్ చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రశాంత్ నీల్ బర్త్‌డే కానుకగా ఏం ప్లాన్ చేస్తున్నాడు అనేది క్లారిటీ రావాల్సి ఉంది. మొత్తానికి ఎన్టీఆర్ బర్త్‌డేకి కచ్చితంగా వార్ 2 నుంచి ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో పాటు, ప్రశాంత్ నీల్ సినిమా నుంచి సాలిడ్ అప్‌డేట్ కన్ఫర్మ్ అయింది. మొత్తానికి ఎన్టీఆర్ బర్త్‌డేకి భారీగానే సందడి ఉంటుందని అభిమానులు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





# సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం(విజయ సారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా శనివారం శ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఒంగోలు వారిచే వీరభద్ర విజయం పై ప్రవచన కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజనిలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

# ఆకస్మిక తనిఖీ



శ్రీశైలం(విజయ సారథి):పరిపాలనాంశాల పరిశీలనలో భాగంగా కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు శనివారం రాత్రి అన్నప్రసాద వితరణను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యనిర్వహణాధికారివారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ అన్నప్రసాద వితరణలో ఆయా వంటకాలన్నీ రుచికరంగా ఉండేటట్లుగా తగు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నప్రసాదవితరణ సమయములో ప్రతీ హాలులో కూడా అన్నప్రసాదాల వడ్డన సజావుగా జరిగేటట్లుగా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలన్నారు. ప్రతీ హాలును కూడా ప్రత్యేకంగా సిబ్బంది ఒకరు నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా అన్నప్రసాద వితరణకు సంబంధించి సమయపాలనను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఉదయం వేళలో అన్నప్రసాదాలను, సాయంకాలం అల్పాహారాన్ని ఎటువంటికాలాతీతం కాకుండా భక్తులకు అందజేస్తుండాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించే భక్తులు అధికసమయం వేచివుండకుండా ఎప్పటికప్పుడు తగు ఏర్పాట్లు చేస్తుండాలని అధికారులకుసూచించారు. అదేవిధంగా అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులతో మర్యాదతతో మెలగాలని అన్నప్రసాద వితరణ సిబ్బందిని ఆదేశించారు

## ఈ దేశ రక్షణ ఈ సాంస్కృతితోనే ముడిపడి ఉన్నది

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే**

**ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



ఆలూరు, మే 17 మన పురాణ ఇతిహాసాలు ధర్మానికి ఎంత ప్రాధాన్యత ఇచ్చాయో దేశ భక్తి, దేశ రక్షణ, ఈదేశం పట్ల మనం నడుచుకోవలసిన విధివిధానాలను ఘంటాపదంగా నొక్కి చెప్పాయని, అందుకే ప్రతి వ్యక్తి పురాణ ఇతిహాసాలను గురించి తెలుసుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో వారు ప్రసంగించారు. అంతకు ముందు ప్రతిరోజు శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ఇ.ఆర్.కె.వి. ప్రసాద్ రావు చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో నాగరాజాచార్యులు, వేదపండితులు అచ్యుత్, గోపాలచార్యులు, శేషయ్యాచార్యులు, రంగయ్యాచార్యులు, గ్రామ పెద్దలు భీమేశ్ రెడ్డి, మల్లిఖార్జున, తిరుమల రెడ్డితోపాటు భక్తసమాజం పాల్గొన్నది.

# వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు చేపట్టండి.

**స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



పాణ్యం/నంద్యాల(విజయ సారథి):రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారంపాణ్యంమార్కెట్‌యార్డులోనిర్వహించిన స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో డిపిఓ శివారెడ్డి, తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ మాసం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ వేసవి తాపాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించిందన్నారు. అనంతరం సమీపంలోని ఇసుక డంప్ ను జిల్లా కలెక్టర్ పరిశీలిస్తూ హౌసింగ్ లబ్ధిదారులకు అవసరమైన ఇసుకను ఈ డంప్ ద్వారా అందజేసి వేగవంతంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లను పరిశీలిస్తూ ఆర్టీసీ ఆర్ఎంతో సమన్వయం చేసుకొని వీలైనంతవరకూ చలువ పందిళ్ళను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులో తేవాలన్నారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను పరిశీలించి అక్కడ ప్రయాణికులకు అందిస్తున్న వైద్య సేవలపై కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా చలివేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు స్వచ్ఛమైన త్రాగునీరు అందజేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలిస్తూ ఇంటింటి చెత్త సేకరణ పై ఆరా తీసి తడి చెత్త పొడి చెత్త వేరు వేరు చేసి తయారుచేసే వర్మీ కంపోస్ట్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఇంటింటి నుంచి సేకరిస్తున్న చెత్తను నిల్వ చేసుకోవడానికి స్థలం కేటాయించాలని సిబ్బంది కలెక్టర్ ను కోరగా అందుకు తగు స్థలాన్ని అన్వేషించాలని తహశీల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్థానిక శిక్షణ కేంద్రాన్ని పరిశీలించి మరింత మెరుగైన రీతిలో శిక్షణ కేంద్రాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది జనవరి నుండి ప్రతినెలా ఒక థీమ్ తో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. జనవరిలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్, ఫిబ్రవరి మాసంలో సోర్స్ – రిసోర్స్, మార్చి మాసంలో సింగల్ యూస్ ప్లాస్టిక్ – ప్రమోట్ రీ యూజబుల్, ఏప్రిల్ మాసంలో ఇ-చెక్, ఈ మే మాసంలో "బీట్ ది హీట్" (వేడిని ప్రభావాలను తగ్గించడం) అనే థీమ్ తో కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన ట్రాఫిక్ కూడళ్ల వద్ద షేడ్ నెట్స్, త్రాగు నీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వేడి తీవ్రతను తగ్గించడానికి రూఫ్ టాప్ గార్డెనింగ్, ప్లాంటేషన్ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. పాణ్యం మండల కేంద్రంలో అన్ని ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

# కర్నూలు ఎయిర్ పోర్ట్ లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

















కర్నూలు(విజయ సారథి):కర్నూలు నగరంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు కర్నూలు ఎయిర్పోర్ట్లో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూల్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ విక్రాంత పటేల్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరిత రెడ్డి, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, పత్తికొండ శాసనసభ్యులు కె ఈ శ్యాంబాబు, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, నందికొట్కూరు శాసనసభ్యులు జయ సూర్య, ఎమ్మెల్సీ బిటి నాయుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్సీ బి. తిరుమల నాయుడు, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్, స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, స్టేట్ కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, స్టేట్ బోయ కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, స్టేట్ రజక ఫెడరేషన్ చైర్మన్ సావిత్రి, కేడీసీసీబీ విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్,, టీటీడీ బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు మాజీ గౌరు వెంకటరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, ఆలూరు ఇన్చార్జి వీరభద్ర గౌడ్, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణ, జనసేన జిల్లా ప్రెసిడెంట్ చింతా సురేష్ బాబు, కెవి సుబ్బారెడ్డి, వైకుంఠం జ్యోతి, ఏవి సుబ్బారెడ్డి, ఎల్వీ ప్రసాద్, కేసీ హరి.. తదితరులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికినారు.





## పరిశుభ్రత అన్నది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి : ఎమ్మెల్యే దగ్గుపాటి


**నారాయణపురంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపి అంబికా**




అనంతపురం(విజయ సారథి):పరిశుభ్రత అన్నది మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని అనంతరం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఎంపి అంబికా లక్ష్మీనారాయణ పాల్గొని పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మొక్కలు కూడా నాటారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ఇల్లు శుభ్రంగా ఉంటే వీధి శుభ్రంగా ఉంటుందని వీధి శుభ్రంగా ఉంటే ఊరు శుభ్రంగా ఉంటుందని ఊరు శుభ్రంగా ఉంటే రాష్ట్రం శుభ్రంగా ఉంటుందని రాష్ట్రం బాగుంటే దేశం బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణ ఆంధ్ర-స్వచంద్ర కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో ఒక డ్రైన్ క్లీన్ చేసిన పాపాన పోలేదని వీధిలైట్లు పోతే వాటిని కూడా మార్చలేదన్నారు. 2014 నుంచి 19మధ్య కాలంలో మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యుత్ పోల్ కి ఎల్ఈడి లైట్ ఉండేలా చేశారన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో ఈ పది నెలల కాలంలోనే 35 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు. ఈ ఏడాదిలో 100 కోట్లతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ సందర్భంగా ఎంపి అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని బీట్ ద హీట్ థీమ్ తో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి వెంకటనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సురేష్, పంచాయితి సెక్రటరీ ప్రవీణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు సహకరించండి.:జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్

నంద్యాల(విజయ సారథి):స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ కోరారు. డిఆర్ఓ ఛాంబర్ లో ఓటర్ల జాబితా రూపకల్పన పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్పీ పార్టీ ప్రతినిధి కొట్టం శ్రీనివాసులు, సిపిఎం పార్టీ ప్రతినిధి పి.నరసింహులు, బిజెపి పార్టీ ప్రతినిధి కే.చంద్రశేఖర్, టిడిపి పార్టీ ప్రతినిధి కే శివరాం రెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ ప్రతినిధి సాయిరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని విధాల సహాయ సహకారాలు అందజేయాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. బూతుల వారీగా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీ ప్రతినిధులకు అందజేశామని... ఈ మేరకు ఓటర్ల జాబితాలోని డెత్ ఓటర్లు, చేర్పులు, మార్పులు బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ 80 సంవత్సరాలు పైబడిన వారికి హోం ఓటింగ్ ఎలా అవకాశం కల్పిస్తారో, అదే రీతిలో గర్భిణీ స్త్రీలకు కూడా కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కోరారు. పురుష, మహిళ ఓటర్లకు కేటాయించిన పోలింగ్ బూతుల్లో కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



# వేసవి ఎండలను ఎదుర్కొందాం

**– ప్రజలను వడదెబ్బ నుండి రక్షించేందుకు మరియు నీటివనరుల పరిరక్షణకు కృషి చేయాలి.:జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**
**– పెద్దపప్పూరు మండల కేంద్రంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ**




అనంతపురం(విజయ సారథి):వేసవి ఎండలను ధీటుగా ఎదుర్కొందామని, ప్రజలను వడదెబ్బ నుండి రక్షించేందుకు మరియు నీటివనరుల పరిరక్షణకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కింద ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని బీట్ ద హీట్ థీమ్ తో శనివారం పెద్దపప్పూరు మండల కేంద్రంలో నిర్వహించగా, కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, ఎంపిడిఓ శకుంతల, డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి గంగా మహేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.డబ్ల్యు,పి.సి షెడ్ ను జాయింట్ కలెక్టర్ సందర్శించారు. ఎంపిడిఓ కార్యాలయంలో రూఫ్ వాటర్ స్ట్రక్చర్ ను ప్రారంభించారు. పశువుల నీటి తొట్టె కట్టేందుకు జెసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వేడిని ఎదుర్కొనేందుకు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలను వడదెబ్బ నుండి రక్షించుటకు మరియు నీటివనరుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా బీట్ ద హీట్ పై అవగాహన ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బకు గురైతే తీసుకోవాల్సిన ఫస్ట్ ఎయిడ్ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారికి మజ్జిగ పంపిణీ చేశారు. చలివేంద్రాల ద్వారా త్రాగునీరు అందించే ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. శానిటేషన్ లో పారిశుద్ధ కార్మికులు చేసిన సేవలను గుర్తిస్తూ వారిని జెసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, వాటర్ ఉ శానిటేషన్ కమిటీ సభ్యులు, సర్పంచ్, పంచాయతీ సెక్రెటరీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్, వార్డు మెంబర్లు, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




ఆముదాల వలస(విజయ సారథి )ఆమదాలవలస నియోజకవర్గం లో ఆమదాలవలస మున్సిపాలిటీ ఆఫీస్ వద్ద స్వర్ణ ఆంధ్ర – స్వఛ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్న ఆమదాలవలస శాసన సభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ శ్రీ కూన రవి కుమార్ ఈ సందర్భంగా మున్సిపాలిటీ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు అంత మంచి ఆరోగ్యం వస్తుందని అనారోగ్యానికి వివిధ జబ్బులకి కారణనీ పరిసరాలు అపరిశుభ్రతే కారణం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనీ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత విద్యాసాగర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది మరియు శానిటేషన్ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రంధాలయ పాఠకులచే స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం



కాకినాడ(విజయ సారథి): వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా ఏలేశ్వరం శాఖా గ్రంథాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విశ్రాంతి అధ్యాపకులు చెన్నాప్రగడసత్య గాంధీ, పెన్షర్స్ అసోసియోషన్ వైస్ ప్రెసిడెంట్ వాస పుల్లయ్య, ఎల్ఐసిఏజెంట్ శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి నెల మూడవ శనివారంస్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బూజులు దులిపి, గ్రంథాలయం పరిసర ప్రాంతాలు శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కవి కొండల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలిపేందుకు వెళితే అరెస్టులా: సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష




కర్నూలు(విజయ సారథి):కర్నూలుకు విచ్చేసిన ముఖ్యమంత్రి కి సమస్యలు వివరించేందుకు వెళుతుంటే అరెస్టులు చేస్తారా అని కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష ప్రశ్నించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలుకు విచ్చేసిన సందర్భంగా రాయలసీమ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి ఉమ్మడి కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నంద్యాల డిసిసి అధ్యక్షుడు జె లక్ష్మి నరసింహ యాదవ్, కర్నూల్ సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తున్న సభ దగ్గరికి వెళుతుండగా అందర్నీ పోలీసులు అరెస్టు చేసి ఉలిందకొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా లక్ష్మి నరసింహ యాదవ్ మాట్లాడుతూ అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదనీ ప్రభుత్వాలను ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికి ఉన్నదని తెలియజేశారు. అనంతరం షేక్ జిలాని భాష మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని చెప్పి ఈరోజు సూపర్ సిక్స్ పథకాలను మర్చి పోయాడని కర్నూలు జిల్లా పర్యటనలో చంద్రబాబు నాయుడు తప్పకుండా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ గుండ్రేవుల, వేదవతి, సిద్దేశ్వరం, ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమలో కరువును పారదోలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు కోఆర్డినేటర్ తేనె నాగరాజు, డోన్ కోఆర్డినేటర్ లాయర్ మద్దిలేటి, శ్రీశైలం కోఆర్డినేటర్ ఇస్మాయిల్, కర్నూలు మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు హైమావతి, కాంగ్రెస్ నాయకులు జాకీరు సుబ్రహ్మణ్యం, షేక్ షబ్బీర్, వెంకట్ మొదలగు 20 మంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి




మంత్రాలయం ,మే 17, మన ఇంటితో పాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపిడిఓ నూర్జహాన్ ప్రజలకు సూచించారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అధికారులు ప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూసుకోవాలని తెలిపారు. నీరు నిలిచి అపరిశుభ్రంగా ఉంటే దోమలు ఈగలు వ్యాప్తి చెంది వ్యాధుల బారిన పడి ఆసుపత్రులకు వెళ్లి ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టపోతారని చెప్పారు. అందువల్ల పరిశుభ్రతో ఉంటే ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు. అనంతరం ఎండ తీవ్రతను తట్టుకోవడానికి సూచన చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మంచినీటిని మజ్జిగను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్ రవి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ వెంకటరాముడు, ఇంచార్జ్ కార్యదర్శి ఇస్రత్ భాష, విఆర్ఓ భీమనగౌడు, సచివాలయ, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధి

**:జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజుల రెడ్డి**




కడప(విజయ సారథి):అధికారులు వినూత్నమైన ఆలోచనలతో సృజనాత్మకత రీతిలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజుల రెడ్డి సంయుక్తంగా అధికారులకు సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాల్లో ప్రొద్దుటూరు డ్రైనేజీ వ్యవస్థ, కమర్షియల్ మార్కెట్ యార్డ్ అభివృద్ధి పనులపై సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్ వరదరాజుల రెడ్డి లతో తోపాటు జేసీ అదితి సింగ్, జమ్మలమడుగు ఆర్డిఓ సాయిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అధికారులు కృషి చేయాలని, వినూత్న ఆలోచనలతో ప్రణాళిక బద్ధంగా ప్లాన్ తయారు చేసి అంచలంచలుగా పనులను పూర్తి చేయాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా పనులు చేపట్టాలన్నారు. డ్రైనేజీ వ్యవస్థను ఇంకా మెరుగు పరచాల్సి ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ జనాభా ఎంత, విస్తీర్ణం ఎంత ఉందని డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏ మేరకు నిధులు అవసరమవుతాయో అంచనాలు తయారు చేసి నిర్దేశించిన ఆదేశాలు, సూచనలను పాటించాలన్నారు. ప్రస్తుతము తయారు చేసిన నమునాల్లో కొన్ని మార్పులు చేయాల్సి ఉందన్నారు. ప్రొద్దుటూరును జోన్లవారీగా విభజించి ఒక్కొక్కటిగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పనిలోనూ నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలన్నారు. అలాగే ప్రొద్దుటూరులో నిర్మించనున్న కమర్షియల్ మార్కెట్ యార్డ్ ఆధునాథనంగా గా నిర్మించాలని కూరగాయలు, నిత్యవసర వస్తువులు, ఇతర వ్యాపారాల షాపులు తోపాటు బంగారు నగల షాపులు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అధికారులు అందరూ సమన్వయంతో వినూత్న ఆలోచనలతో అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్ని గృహాలు ఉన్నాయని, ఎంత జనాభా ఉందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రాంతంలో జనాభా అతివేగంగా పెరుగుతోందని అందుకు అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వ్యవస్థ ఎంతవరకు ఉపయోగపడుతుందనే విషయం చెప్పాలని, డ్రైనేజీ వ్యవస్థ మరింత విస్తరించేందుకు ఎంత మేర నిధులు అవసరమని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించి నిధుల అంచనాలను తెలపాలని చెప్పారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ప్రొద్దుటూరు టిడిపి యువ నాయకుడు శివారెడ్డి, తహసిల్దారు గంగయ్య, మున్సిపల్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com